ఈనాడు
అనంతపురం

మంగళవారం 15 ఆగస్టు 2017 | 16 పేజీలు

ఇక విద్యా ప్రగతి

ఉపవిద్యా శాఖాధికారుల నియామకం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: జిల్లాకు నలుగురు ఉపవిద్యాశాఖాధికారులను నియమిస్తూ విద్యాశాఖ కమిషనరు ఉత్తర్వులు జారీ చేశారు. గత ఆరునెలల క్రితమే నియామకాలు జరిగాయి. అప్పట్లో సీనియర్ ప్రధానోపాధ్యాయులు కోర్టును ఆశ్రయించడంతో ప్రక్రియ ఆగిపోయింది. తాజాగా ప్రభుత్వ, జడ్పీ పాఠశాలలను పరిగణనలోకి తీసుకుని నియామకాలు చేపట్టారు. గత ఆరునెలలుగా అనంతపురం, ధర్మవరం, గుత్తి, పెనుకొండ డివిజన్లకు ఉపవిద్యాశాఖాధికారులు లేరు. దీంతో విద్యాశాఖ నిర్ణయాలు సకాలంలో అమలు కాక ఇబ్బందులు నెలకొన్నాయి. అధికారుల నియామకంతో విద్యా ప్రగతి పరుగులు తీస్తుందని భావిస్తున్నారు. జిల్లాలో 5 వేలకు పైగా పాఠశాలలు, 6 లక్షలకు పైగా విద్యార్థులు ఉన్నారు. 17 వేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. విద్యాశాఖ నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలు కావాలంటే డివిజన్ అధికారులు ఉండాల్సిందే.

సీనియార్టీకి ప్రాధాన్యం

ప్రధానోపాధ్యాయుల సీనియార్టీకి ప్రాధాన్యం ఇస్తూ ఉపవిద్యాశాఖాధికారుల నియామకం జరిగింది. అనంతపురం ఉపవిద్యాశాఖాధికారిగా నేత్రపల్లి

మిగతా 7లో

భూలోకం.. బృందావనం



గాలితో రాగాలు పలికించాడు ఆ వేణుగోపాలుడు. నల్లని రంగున్నా.. తెల్లని మనసు ఉండాలని చాటిచెప్పాడు మువ్వగోపాలుడు. వెన్నదొంగగా ఎన్నో సందేశాలిచ్చాడు. అల్లరి కృష్ణుడిగా విలువైన సమాచారం అందించాడు. రథసారథిగా గీతోపదేశం చేశాడు. రాజకీయాలు ఎన్ని చేసినా.. మంచికే మద్దతు పలకాలని నిరూపించాడు. ఇన్ని లీలలు నేర్పిన నల్లనయ్యకు భక్తులు వెన్నల హారతులు ఇచ్చారు. పల్లెలు, పట్టణాలు రేపల్లెలుగా మారాయి. భూలోకం.. బృందావనమైంది. కృష్ణాష్టమి సందర్భంగా భక్తులు సోమవారం విశేష పూజలు చేశారు. ధర్మాన్ని అనుసరించి దైవమైన శ్రీకృష్ణుడు యుగాలు గడిచినా భక్తులతో నిత్యనీరాజనాలు అందుకుంటున్నాడనడానికి ఏటా జరిగే కార్యక్రమాలే నిదర్శనం. ఇస్కాన్ మందిరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు చిన్నికృష్ణులు, గోపికల వేషధారణలో అలరించారు. జిల్లాలోని పలు ఆలయాల్లో అన్నదానం చేశారు. ఉట్ల సంబరాలు అంబరాన్నంటాయి.

- న్యూస్‌టుడే, అనంత గ్రామీణం





స్వాతంత్ర్య వేడుకలకు పరేడ్ మైదానం ముస్తాబయింది. వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. జిల్లా యంత్రాంగం ఏర్పాట్లన్నీ పూర్తి చేసింది. ప్రదర్శన శాలలతోపాటు ఆయా శాఖల శకటాలను సిద్ధం చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గ్రామీణ గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేయనున్నారు.

- వివరాలు 11లో



కియా.. మొర్రో!



ఈ చిత్రంలో కనిపిస్తున్న ఇల్లు పెనుకొండ పట్టణం జీఐసీ కాలనీలోనిది. ఆరేళ్ల కిందట నెలకు రూ.ఐదు వేలు చొప్పున అద్దె చెల్లించేలా ఓ వ్యక్తి యజమానితో ఒప్పందం కుదుర్చుకున్నారు. నాలుగేళ్ల తరువాత యజమాని రూ.వెయ్యి పెంచారు. నాలుగు నెలల కిందట మరో వెయ్యి పెంచి రూ.ఏడు వేలు చెల్లించాలని సూచించారు. ఇంతలో కియా పరిశ్రమ పనులు ప్రారంభమవడంతో ఆగస్టు నుంచి రూ.20 వేలు అద్దె చెల్లిస్తేనే ఉండండి.. లేదంటే ఇల్లు ఖాళీ చేయాలని యజమాని ఒత్తిడి చేస్తున్నారని అద్దెకు ఉన్న వ్యక్తి ఆందోళన చెందుతున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తయ్యింది. ఇలాంటి సమయంలో ఇంకో చోటికి వెళితే పిల్లల చదువులకు భంగం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- ★ పారిశ్రామిక ప్రగతితో చుక్కల్లో అద్దెలు
- ★ పెనుకొండలో రెట్టింపవుతున్న ఇంటి బాడుగ
- ★ ఏకంగా రూ.6 వేల నుంచి రూ.20 వేలకు పెంపు

పెనుకొండ పట్టణం, న్యూస్‌టుడే: కియా పరిశ్రమ రాకతో పెనుకొండలో ఇంటి అద్దెను యజమానులు అమాంతంగా పెంచేశారు. గతంలో అన్ని వసతులున్న ఒక పడక గది ఇంటికి రూ.మూడు వేలు, రెండు పడక గదులున్న ఇంటికి రూ.ఐదు వేలు అద్దె ఉండేది. ప్రస్తుతం ఇదే ఇంటికి రూ.10 వేలు, రూ.20 వేలు చెల్లించాలని యజమానులు ఒత్తిడి చేస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో చిరువ్యాపారులు, చిరుద్యోగులు పెనుకొండ వదిలి సమీపంలోని మంగాపురం, ఇస్లాపురం, వెంకటరెడ్డిపల్లి, తిమ్మాపురం గ్రామాలకు వెళ్తున్నారు.

పెనుకొండలో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ రూ.రెండు వేల నుంచి రూ.ఐదు వేల వరకు ఉంటుంది. ఇక్కడ అద్దె మాత్రం అందుకు పదింతలు ఉండటంతో కొత్తగా

మిగతా 7లో

స్వచ్ఛ అడుగు..

పల్లె వెలుగు!

- భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు శ్రీకారం
- 13 పంచాయతీల ఎంపిక
- రూ.50 కోట్లతో ప్రతిపాదనలు



ఈనాడు - అనంతపురం: స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. అన్ని మండల, పంచాయతీ కేంద్రాల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంకల్పించింది. తొలివిడతగా కొన్నింటిని ఎంపిక చేసింది. ఆయా ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీని ఏర్పాటు చేసి, మురుగు సమస్యకు పరిష్కారం చూపనుంది. ఈక్రమంలో జిల్లా అధికారులు 13 పంచాయతీలను ఎంపిక చేసి, ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. ఈ పనులకు ఉపాధి నిధులను వెచ్చించనున్నారు.

పల్లెల్లో పారిశుద్ధ్యం అంతంత మాత్రమే.. ఇక మురుగు కాలువల పరిస్థితి చెప్పనక్కర్లేదు.. ఎక్కడికక్కడ కాలువల్లో చెత్తాచెదారం పేరుకుని, నీరు ముందుకు కదలని పరిస్థితి. దుర్వాసనతోపాటు దోమలకు నిలయాలుగా మారాయి. ప్రజలను రోగాలకు గురిచేస్తున్నాయి.. ఇలాంటి సమస్యలన్నింటికీ పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి పల్లెలో భూగర్భ మురుగు కాలువ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించారు. తాగునీటి ఎద్దడి నివారణ, రహదారుల నిర్మాణం, మురుగు నీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలోనే అన్ని ప్రాంతాల్లో భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థను ఏర్పాటుకు సంకల్పించారు. తద్వారా స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధించాలన్నదే లక్ష్యం. ఇప్పటికే జిల్లాలోని పలు పట్టణాల్లో భూగర్భ కాలువలు ఏర్పాటు చేస్తామని నాయకులు హామీలు ఇచ్చారు. తాజాగా పలు పంచాయతీల్లో భూగర్భ కాలువ పనులపై దృష్టి సారించారు. తొలుత నియోజకవర్గానికి ఒక పంచాయతీని ఎంపిక చేశారు. మండల కేంద్రంగా ఉన్న పంచాయతీలకు ప్రాధాన్యత ఇచ్చారు. అనంతపురం మినహా మిగిలిన 13 నియోజకవర్గాల్లో ఒక్కో పంచాయతీని ఎంపిక చేశారు.

ఏఏ ప్రాంతాలు..

జిల్లాలోని 13 పంచాయతీల్లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఏమేరకు నిధులు

మిగతా 7లో

లక్కీడ్రా పేరుతో విక్రయాలు

నిందితుల అరెస్టు



అరెస్టయిన నిందితులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: లక్కీడ్రా పేరుతో గృహోపకరణ వస్తువులను విక్రయించే ముఠాను మూడో నగర ఠాణా పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సీఐ మురళీకృష్ణ తెలిపిన వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్‌కు చెందిన ఐదుగురితో కూడిన ముఠా జిల్లా కేంద్రంతో పాటు గార్లదిన్నె, శింగనమల, పామిడి, కూడేరు, బుక్కరాయసముద్రం, ధర్మవరం, గుత్తి పట్టణాల్లో తిరుగుతూ రూ.100తో ఒక స్క్రాచ్ కార్డును విక్రయిస్తున్నారు. కార్డును స్క్రాచ్ చేయగా.. అందులో నగదు ఎంత ఉందో చూసి ఆ మేరకు గృహోపకరణాలు ఇంటికి డోర్‌డెలివరీ చేస్తామని చెబుతున్నారు. నాసిరకం వస్తువులను సరఫరా చేస్తున్నారు. టేబుల్ ఫ్యాను, గ్యాస్ స్టౌ, డీవీడీ ప్లేయర్, హోం థియేటర్, కుక్కర్లు, గ్రైండర్లు, వాషింగ్ మిషన్లు, ఎల్‌సీడీ టీవీలు, ఫ్రిజ్ వంటి వస్తువులు తక్కువ ధరకు వస్తాయని నమ్మబలికి విక్రయాలు సాగిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఐదుగురిని గుత్తిరోడ్డులోని మార్కెట్ యార్డు సమీపంలో సోమవారం అరెస్టు చేశారు. నిందితుల్లో ఆదిలాబాద్ జిల్లా ఇందిరానగర్‌కు చెందిన రాథోడ్, గాంధీనగర్‌కు చెందిన నల్లకిరణ్, ఆదోని రాజరాజేశ్వరినగర్‌కు చెందిన భీమలింగ, నిజామాబాద్ జిల్లా కమాల్‌వీధికి చెందిన చౌదరి కిశోర్ అరెస్టయిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నారాయణరెడ్డి, క్రాంతికుమార్, జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భార్యపై భర్త దాడి



రాయదుర్గం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న తిప్పమ్మ

ఆర్బీవంక (రాయదుర్గం గ్రామీణం), న్యూస్‌టుడే: భర్త.. భార్యపై దాడిచేసి పరారైన సంఘటన రాయదుర్గం మండలం ఆర్బీవంక గొల్లల దొడ్డి గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసులు, గ్రామ ప్రజలు తెలిపిన వివరాల మేరకు.. ఆర్బీవంక గ్రామానికి చెందిన గొల్ల తిప్పమ్మ (30) అనే మహిళకు చదం గొల్లల దొడ్డి గ్రామానికి చెందిన గొల్ల బాగూరప్పతో నాలుగేళ్ల కిందట వివాహమైంది. వారికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. తిప్పమ్మ తల్లిదండ్రులకు ఒకే కూతురు కావడంతో అల్లుడు ఇల్లరికం వచ్చాడు. గత కొన్ని నెలలుగా భార్యను వేధించే వాడు. ఆమె తల్లి ఇటీవలనే మరణించింది. తండ్రి మతిస్థిమితం లేకపోవడంతో కూతురు బాగోగులు పట్టించుకునేవారు లేకపోవడంతో భర్త వేధింపులు అధికమయ్యాయి. భర్త తన ఇంటికి రావాలని డిమాండ్ చేస్తూ.. భార్యను కర్రతో చితకబాదాడు. రక్తగాయాలతో అపస్మారకస్థితిలో ఉన్న ఆమెను బంధువులు చికిత్స నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రాయదుర్గం ఎస్సై మహానంది బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

తేనె టీగల దాడిలో నలుగురికి గాయాలు



చిన్నా



శ్రీనివాసులు



గణేష్

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని బిల్వంపల్లి గ్రామ సమీపంలో వ్యవసాయబావి వద్ద పెద్ద తేనే టీగలు నలుగురిపై దాడి చేశాయి. వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి కాలినడకన ఇంటికి వస్తున్న వారిని ఒక్కసారిగా ఇవి చుట్టుముట్టి కుట్టాయి. బిల్వంపల్లికి చెందిన చిన్నా, శ్రీనివాసులు, హర్షవర్దన్, గణేష్ గాయపడ్డారు. వీరిని గ్రామస్థులు చికిత్స నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యువకుడి అదృశ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: కమలానగర్‌కు చెందిన యువరాజ్(22) అనే యువకుడు అదృశ్యం అయినట్లు కుటుంబసభ్యులు ఒకటవ నగర ఠాణాలో ఫిర్యాదు చేశారు. అతను మందుల దుకాణంలో పని చేస్తున్నాడు. సోమవారం నుంచి కనిపించకపోవడంతో పాటు ఫోన్ పని చేయకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు భవన కార్మికుడి మృతి

అమరాపురం, న్యూస్‌టుడే: మండలంలోని బసవనపల్లిలో సన్నపాతప్ప (36) అనే భవన కార్మికుడు సోమవారం ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కింద పడి మృతి చెందారు. బసవనపల్లిలో నిర్మిస్తున్న భవనం రెండో అంతస్తు నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందికి పడిపోయారు. దీంతో తీవ్ర గాయాలైన ఆయన్ను మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచనతో బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు భార్య చంద్రమ్మ వాపోయింది. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై వెంకటస్వామి తెలిపారు.

ద్విచక్ర వాహనానికి మంటలు

ప్రాణాలతో బయటపడిన చోదకుడు

బళ్లారి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం వెనుక భాగం నుంచి ఆకస్మికంగా మంటలు వ్యాపించి పూర్తిగా కాలి పోయిన ఘటన ఆదివారం రాత్రి బళ్లారి నగరంలో జరిగింది. వాహనదారుడు ప్రాణాలతో బయట పడ్డాడు. ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి చెందిన రమేష్ అనే వ్యక్తి వ్యాపార నిమిత్తం బళ్లారి విద్యానగర్‌లో స్థిరపడ్డాడు. ఆదివారం రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో టి.వి.ఎస్. కంపెనీకి చెందిన జుబేటర్ స్కూటర్‌కు సుధాక్రాస్‌లో పెట్రోల్ వేసుకుని చిన్నారిని ముందు కూర్చోబెట్టుకొని ఇంటికి వస్తున్నాడు. స్థానిక విద్యానగర్ కూడలి వద్దకు రాగానే ద్విచక్ర వాహనం వెనుక భాగం కాలిన వాసనతో మంటలు రావడాన్ని గుర్తించి రమేష్ చిన్నారిని తీసుకుని పక్కకు పరుగులు తీశాడు. రహదారిపైనే ద్విచక్రవాహనం పూర్తిగా కాలిపోయింది. అక్కడ ఉన్న వ్యాపారులు తదితరులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. ఈ విషయం తెలుసుకున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే లోపు ద్విచక్రవాహనం పూర్తిగా దగ్ధమైంది. రమేష్ ఏడాది క్రితం గుంతకల్లులో ద్విచక్రవాహనం కొనుగోలు చేశాడు.

బెంగళూరులో మహిళ హత్య

బెంగళూరు (యశ్వంతపురం), న్యూస్‌టుడే: యశ్వంతపుర పోలీసు స్టేషన్ పరిధిలోని బీకేనగరలో ఓ మహిళ హత్యకు గురైన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. హతురాలిని అనంతపురం నివాసి అనిత అలియాస్ హనుమక్క(35)గా స్థానిక పోలీసులు గుర్తించారు. వంట చేసే వ్యక్తి నివసించే గదిలో ఆమె హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. భర్త మృతి చెందిన తరువాత కుమారుడితో కలిసి రెండేళ్ల కిందట నగరానికి వచ్చి మత్తికెరెలో అద్దె ఇంట్లో ఉంటోంది. డిప్లొమా చేస్తున్న ఆమె కొడుకు కళాశాలకు సెలవు ఇవ్వడంతో సొంత ఊరికి వెళ్లాడు. యశ్వంతపుర రైల్వేస్టేషన్‌లోని ఫాస్ట్‌ఫుడ్ కేంద్రంలో వంట చేసే మంజు అలియాస్ రవితో ఆమెకు పరిచయం ఏర్పడింది. బీకేనగర రెండో ప్రధాన దారిలో మంజు అద్దె గదిలో నివసిస్తున్నాడు. అప్పుడప్పుడు ఆమె ఆ గదికి వచ్చి కొంతసేపు ఉండి వెళ్లేదని స్థానికులు తెలిపారు. సోమవారం ఉదయం ఆ గది నుంచి దుర్వాసన రావడాన్ని గమనించిన యజమాని, అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు అక్కడికి వచ్చి గది తలుపులు పగలగొట్టి లోపలకు వెళ్లి చూడగా ఆమె రక్తం మడుగులో పడి ఉంది. రెండు, మూడు రోజుల కిందట హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. దుండగుడు మంజు ఆమెను కత్తితో పొడిచి మృతదేహాన్ని అక్కడే ఉంచి తలుపునకు తాళం వేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని రామయ్య ఆసుపత్రికి తరలించారు. పరారైన దుండగుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఐచర్ వాహనం బోల్తా

డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై కక్కలపల్లి సమీపంలో టైరు పేలడంతో ఐచర్ వాహనం బోల్తా పడింది. అనంతపురం నుంచి చిక్‌బళ్లాపూర్‌కు సెంట్రింగ్ సామగ్రిని తీసుకెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో డ్రైవర్ గురురాజ్ గాయపడ్డాడు.. క్షతగాత్రుడిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: కడపకు చెందిన వెంకట్రామిరెడ్డి అశోక్‌నగర్‌లోని కుమార్తె భారతి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మూడేళ్ల క్రితం అతని భార్య మృతి చెందింది. దీంతో ఒంటరిగా ఉంటున్నాడు. రెండ్రోజుల క్రితం అనంతపురానికి కుమార్తెను చూడటానికి వచ్చిన వెంకట్రామిరెడ్డి సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చూసుకోవడానికి ఎవరూ లేకపోవడంతో అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరణకు వచ్చారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకటో పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అనంతపురం నుంచి రైళ్లు బయలుదేరే వేళలు

రైలు నెం.	ఎక్కడి నుంచి	ఎక్కడి వరకు	వచ్చే వేళ	బయలుదేరు వేళ
22134	యశ్వంతపూర్	సోలాపూర్	0.18	0.20
16591	హుబ్లీ	మైసూర్	0.58	1.00
11302	బెంగళూరు సిటీ	ముంబాయి(సీఎస్‌టీ)	1.09	1.10
12785	కాచిగూడ	బెంగళూరుసిటీ	1.48	1.50
11301	ముంబాయి	బెంగళూరుసిటీ	2.38	2.40
16592	మైసూర్	హుబ్లీ	2.44	2.45
22133	సోలాపూర్	యశ్వంతపూర్	3.03	3.05
16594	బెంగళూరుసిటీ	నాందేడ్	4.19	4.20
17308	భాగల్‌కోట్	మైసూర్	4.28	4.30
17603	కాచిగూడ	యశ్వంతపూర్	5.23	5.25
18463	భువనేశ్వర్	బెంగళూరుసిటీ	6.19	6.20
12628	న్యూఢిల్లీ	బెంగళూరుసిటీ	8.18	8.20
11013	లోకమాన్యతిలక్	కోయంబత్తూర్	15.33	15.35
18464	బెంగళూరుసిటీ	భువనేశ్వర్	18.39	18.40
17604	యశ్వంతపూర్	కాచిగూడ	20.09	20.10
11014	కోయంబత్తూర్	లోకమాన్యతిలక్	20.53	20.55
17307	మైసూర్	భాగల్‌కోట్	21.46	21.48
12786	బెంగళూరుసిటీ	కాచిగూడ	22.35	22.36
16593	నాందేడ్	బెంగళూరుసిటీ	22.58	23.00
12627	బెంగళూరుసిటీ	న్యూఢిల్లీ	23.24	23.25
ప్యాసింజర్ రైళ్లు				
57438	హిందూపురం	గుంతకల్లు	9.00	9.02
57437	గుంతకల్లు	హిందూపురం	17.28	17.30
56504	విజయవాడ	బెంగళూరు	10.48	10.50
56503	బెంగళూరు	విజయవాడ	14.09	14.10
57476	గుంతకల్లు	తిరుపతి	8.33	8.35
57475	తిరుపతి	గుంతకల్లు	18.08	18.10
57478	కళ్యాణదుర్గం	తిరుపతి	19.28	19.30
57477	తిరుపతి	కళ్యాణదుర్గం	7.08	7.10
ఆదివారం నడిచే రైళ్లు				
16332	త్రివేండ్రం	ముంబాయి	2.14	2.15
22692	నిజాముద్దీన్	బెంగళూరుసిటీ	2.18	2.20
22884	యశ్వంతపూర్	పూరి	3.19	3.20
12732	సికింద్రాబాద్	తిరుపతి	4.13	4.15
17215	విజయవాడ	ధర్మవరం	8.58	9.00
17216	ధర్మవరం	విజయవాడ	18.30	18.32
16534	బెంగళూరుసిటీ	భగత్‌కి కోటి	21.23	21.25
12731	తిరుపతి	సికింద్రాబాద్	22.08	22.10
12194	జబల్‌పూర్	యశ్వంతపూర్	9.13	9.15
16502	యశ్వంతపూర్	అహమ్మదాబాద్	17.39	17.40
12193	యశ్వంతపూర్	జబల్‌పూర్	19.46	19.48
12591	గోరఖ్‌పూర్	యశ్వంతపూర్	23.48	23.50
22691	బెంగళూరుసిటీ	నిజాముద్దీన్	23.53	23.55
సోమవారం నడిచే రైళ్లు				
22692	నిజాముద్దీన్	బెంగళూరుసిటీ	2.18	2.20
12647	కోయంబత్తూర్	నిజాముద్దీన్	3.18	3.20
16339	ముంబాయి	నాగర్‌కోయిల్	5.38	5.40
17616	మధురై	కాచిగూడ	6.07	6.08
12735	సికింద్రాబాద్	యశ్వంతపూర్	3.43	3.45
12252	కోర్బా	యశ్వంతపూర్	9.14	9.15
16613	రాజ్‌కోట్	కోయంబత్తూర్	11.53	11.55
16217	మైసూర్	షిర్డి	13.10	13.12
19567	ట్యుటికోరిన్	ఓఖా(ద్వారకా)	14.59	15.00
12736	యశ్వంతపూర్	సికింద్రాబాద్	20.23	20.25
16569	యశ్వంతపూర్	కాచిగూడ	19.03	19.05
12769	తిరుపతి	సికింద్రాబాద్	20.23	20.25
12592	యశ్వంతపూర్	గోరఖ్‌పూర్	21.23	21.25
22691	బెంగళూరుసిటీ	నిజాముద్దీన్	23.53	23.55
మంగళవారం నడిచే రైళ్లు				
12766	అమరావతి	తిరుపతి	0.38	0.40
16340	నాగర్‌కోయిల్	ముంబాయి	2.14	2.15
22683	యశ్వంతపూర్	లక్నో	3.18	3.20
17211	మచిలీపట్నం	యశ్వంతపూర్	4.24	4.25
16331	ముంబాయి	త్రివేండ్రం	5.38	5.40
17215	విజయవాడ	ధర్మవరం	8.58	9.00
17216	ధర్మవరం	విజయవాడ	18.30	18.32
17212	యశ్వంతపూర్	మచిలీపట్నం	19.04	19.05
12765	తిరుపతి	అమరావతి	20.23	20.25
16570	కాచిగూడ	యశ్వంతపూర్	21.38	21.40
16531	నిజాముద్దీన్	బెంగళూరుసిటీ	23.48	23.50
బుధవారం నడిచే రైళ్లు				
12770	సికింద్రాబాద్	తిరుపతి	0.38	0.40
16340	నాగర్‌కోయిల్	ముంబాయి	2.14	2.15
22692	నిజాముద్దీన్	బెంగళూరుసిటీ	2.18	2.20
12251	యశ్వంతపూర్	కోర్బా	3.19	3.20
12735	సికింద్రాబాద్	యశ్వంతపూర్	3.43	3.45
12976	జైపూర్	మైసూర్	7.58	8.00
12736	యశ్వంతపూర్	సికింద్రాబాద్	20.23	20.25
16569	యశ్వంతపూర్	కాచిగూడ	19.03	19.05
22601	చెన్నై	షిర్డి	19.46	19.48
16218	షిర్డి	మైసూర్	21.28	21.30
12731	తిరుపతి	సికింద్రాబాద్	22.08	22.10
16501	అహమ్మదాబాద్	యశ్వంతపూర్	23.28	23.30
22691	బెంగళూరుసిటీ	నిజాముద్దీన్	23.53	23.55
గురువారం నడిచే రైళ్లు				
16340	నాగర్‌కోయిల్	ముంబాయి	2.14	2.15
22692	నిజాముద్దీన్	బెంగళూరుసిటీ	2.18	2.20
12732	సికింద్రాబాద్	తిరుపతి	4.13	4.15
17211	మచిలీపట్నం	యశ్వంతపూర్	4.24	4.25
16339	ముంబాయి	నాగర్‌కోయిల్	5.38	5.40
15023	గోరఖ్‌పూర్	యశ్వంతపూర్	6.08	6.10
17215	విజయవాడ	ధర్మవరం	8.58	9.00
17216	ధర్మవరం	విజయవాడ	18.30	18.32
16533	భగత్‌కి కోటి	బెంగళూరుసిటీ	23.48	23.50
12975	మైసూర్	జైపూర్	17.39	17.40
17212	యశ్వంతపూర్	మచిలీపట్నం	19.04	19.05
12648	నిజాముద్దీన్	కోయంబత్తూర్	19.38	19.40
22831	హౌరా	పుట్టపర్తి	20.43	20.45
16570	కాచిగూడ	యశ్వంతపూర్	21.38	21.40
12731	తిరుపతి	సికింద్రాబాద్	22.08	22.10
22691	బెంగళూరుసిటీ	నిజాముద్దీన్	23.53	23.55
శుక్రవారం నడిచే రైళ్లు				
12766	అమరావతి	తిరుపతి	0.38	0.40
15024	యశ్వంతపూర్	గోరఖ్‌పూర్	3.18	3.20
16339	ముంబాయి	నాగర్‌కోయిల్	5.38	5.40
12735	సికింద్రాబాద్	యశ్వంతపూర్	3.43	3.45
12976	జైపూర్	మైసూర్	7.58	8.00
22832	పుట్టపర్తి	హౌరా	9.04	9.05
12252	కోర్బా	యశ్వంతపూర్	9.14	9.15
16614	కోయంబత్తూర్	రాజ్‌కోట్	12.19	12.20
12736	యశ్వంతపూర్	సికింద్రాబాద్	20.33	20.35
16569	యశ్వంతపూర్	కాచిగూడ	19.03	19.05
12769	తిరుపతి	సికింద్రాబాద్	20.23	20.25
16532	బెంగళూరు సిటీ	హజరత్ నిజాముద్దీన్	21.23	21.25
22602	షిర్డి	చెన్నై	23.28	23.30
శనివారం నడిచే రైళ్లు				
12770	సికింద్రాబాద్	తిరుపతి	0.38	0.40
16340	నాగర్‌కోయిల్	ముంబాయి	2.14	2.15
12251	యశ్వంతపూర్	కోర్బా	3.19	3.20
17211	మచిలీపట్నం	యశ్వంతపూర్	4.24	4.25
16339	ముంబాయి	నాగర్‌కోయిల్	5.38	5.40
22684	లక్నో	యశ్వంతపూర్	9.13	9.15
19568	ఓఖా	ట్యుటికోరిన్	11.53	11.55
17615	కాచిగూడ	మధురై	12.54	12.55
22883	పూరి	యశ్వంతపూర్	14.34	14.35
12975	మైసూర్	జైపూర్	17.39	17.40
17212	యశ్వంతపూర్	మచిలీపట్నం	19.04	19.05
12765	తిరుపతి	అమరావతి	20.23	20.25
16570	కాచిగూడ	యశ్వంతపూర్	21.38	21.40

చికెన్ ధరలు

బ్రాయిలర్ - కేజీ

కోడిమాంసం - రూ. 140
కోడిమాంసం(స్కిన్‌లెస్) - రూ.170
బోన్‌లెస్ - రూ.300
హోల్‌సేల్ లైవ్ - రూ 72
నాటుకోడి (లైవ్) - రూ.330
నాటుకోడి మాంసం - రూ.350

మటన్ ధరలు

పొట్టేలు మాంసం- కేజీ రూ.440
గొర్రె మాంసం- కేజీ రూ.380

చేపలు ధరలు

సాధారణ చేపలు రూ.120
కట్ల రూహు చేపలు రూ.130
బొంగ్డా చేపలు- రూ.200
బోన్‌లెస్ చేపలు- రూ.220
చిన్న టైగర్ రొయ్యలు- రూ.240
పీతలు - రూ.170

కోడిగుడ్లు

డజను గుడ్లు(12) - రూ.52
హోల్‌సేల్(100) - రూ.400

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠ ధర:	310.00	250.00
గరిష్ఠ ధర:	407.00	346.00
సగటు ధర:	358.00	307.00

తెరపై ఈనాడు

అనంతపురం

- గంగ... లై
- గౌరి.... ఫిదా
- గాయత్రి.. నేనే రాజు నేనే మంత్రి
- గౌతమి... గౌతమ్‌నంద
- త్రివేణి... జయ జానకి నాయక
- తరంగిణి... నక్షత్రం
- తేజస్విని... టాయ్‌లెట్
- శాంతి... నేనే రాజు నేనే మంత్రి
- సుధ.. లై
- స్వప్న... టక్కర్ పంచ్
- ఎస్వీ సినిమ్యాక్స్.. జయ జానకి నాయక
- నీలిమ... రారండోయ్ వేడుక చూద్దాం

గోకుల కృష్ణ.. నీపై తరగని తృష్ణ..

ఆలయాల్లో భక్తుల సందడి


యువత.. ఆనందహేళ : ఇస్కాన్‌కు తరలివస్తూ..

వెన్ననే కాదు.. మా మనసులను కూడా దోచావయ్యా చిన్నికృష్ణ.. నీపై మాకెప్పటికీ తరగదు తృష్ణ.. అంటూ భక్తులు గోకుల కృష్ణుడికి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని జిల్లాలోని దేవాలయాలు భక్తులతో కళకళలాడాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రీకృష్ణ, గోపికల్లా అలంకరించి ముచ్చట తీర్చుకొన్నారు. పలు ప్రాంతాల్లో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు. కోలాటమాడుతూ.. చప్పట్లు కొడుతూ శ్రీకృష్ణ వేషధారణలో ఉన్న తమ పిల్లలను ఉత్సాహపరించారు. అనంతపురం నగర శివారులో ఉన్న ఇస్కాన్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుదీపాలతో అలంకరించిన ఆలయం ఆకట్టుకొంది. – న్యూస్‌టుడే బృందం


ఇస్కాన్‌లో బారులుదీరిన భక్తులు


సకుటుంబ సమేతంగా.. కృష్ణుడు


తనయుడిని సిద్ధం చేస్తున్న కానిస్టేబుల్


వేషధారణలో చిన్నారి


మొక్కులు తీర్చుకుంటూ..


బత్తలపల్లిలో...


నగరంలో ఉట్టికొడుతూ...


పెనుకొండలో...


చిన్ని కృష్ణులు


ఇస్కాన్‌లో గోపికా.. కృష్ణుడి వేషధారణలో చిన్నారులు


హిందూపురంలో..

పోలీసు వాట్సాప్‌కు సమాచారం ఇవ్వండి

ఎస్పీ అశోక్‌కుమార్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు వాట్సాప్ నం.99898 19191కు సమాచారం పంపాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. వాట్సాప్ నంబరు ప్రగతిపై ఆయన సోమవారం సిబ్బందితో సమీక్షించారు. ఉరవకొండ, కుందుర్పి, ధర్మవరం, చిలమత్తూరు, ముదిగుబ్బ, రొళ్ల గ్రామాల నుంచి ప్రజలు పేకాట ఆడుతున్న సమాచారం పంపారన్నారు.. సమాచారం అందిన వెంటనే పోలీసులు దాడులు నిర్వహించి 31 మందిని అరెస్టు చేసి రూ.28,100 స్వాధీనం చేసుకున్నారన్నారు. కణేకల్లు మండలం పూలచెర్ల, ఇటుకపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని చిన్నకుంటపల్లి, శెట్టూరు మండలం లక్ష్మంపల్లి, బెళుగుప్ప మండల కాలువపల్లిలో గొలుసు మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న విషయమై వాట్సాప్‌కు సమాచారం అందిందన్నారు. పోలీసులు దాడులు నిర్వహించి 62 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా క్రికెట్ బెట్టింగు, మట్కా, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై కూడా వాట్సాప్‌కు చిత్రాలను, సమాచారాన్ని తెలియజేయవచ్చన్నారు.

నియంత్రికలపై పరిశీలన

అనంతపురం(విద్యుత్తు),న్యూస్‌టుడే: హెచ్‌వీడీఎస్ పథకంలో నెలకొన్న అక్రమాలపై ఈ నెల 14న 'ఈనాడు'లో ప్రచురితమైన 'సీల్..అక్కడేగోల్‌మాల్' కథనానికి ఎస్పీడీసీఎల్ సీఎండీ హెచ్.వై.దొర స్పందించారు. అనంతపురం కన్‌స్ట్రక్షన్ డీఈ రవీంద్రను దీనిపై విచారించి నివేదికను పంపాలని ఆదేశించారు. దీంతో సోమవారం డీఈ, ఏఈ రంగస్వామితో కలిసి హెచ్‌వీడీఎస్ పథకానికి నియంత్రికలు పంపిణీ చేస్తున్న అనంతపురం టీవీటవర్ వద్ద ఉన్న కేంద్రాన్ని పరిశీలించారు. అధికారులు పరిశీలించిన అంశాలపై నివేదికను సీఎండీకి పంపనున్నట్లు డీఈ తెలిపారు..

ఈనాడు కథనానికి స్పందన

హిందూపురం

కూరగాయల ధరలు (కిలో.రూ.ల్లో)

హిందూపురంఅర్బన్, న్యూస్‌టుడే: వంకాయ 20-30, మిరప 60-70, బీరకాయ 40, గోరుచిక్కుడు 30, బెండకాయ 30, బీన్స్ 40, టమోటా 40, ముల్లంగి 30, కోస్ 20, కాలీఫ్లవర్ (ఒకటికి) 20, మునక్కాయలు 60, ఉల్లిపాయలు 40, వెల్లుల్లి 80, ఆలుగడ్డలు 20, బీట్‌రూట్జ్ 40, కాకర 60, క్యారెట్ 60, సొరకాయ 30, క్యాప్సీకమ్ 40, పచ్చిబఠాణి 30.

ఉప విద్యాధికారిగా నాగభూషణం

హిందూపురం పట్టణం: పెనుకొండ డివిజన్ ఉప విద్యాధికారి (డిప్యూటీ డి.ఇ.వో.)గా నాగభూషణం సోమవారం నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం లేపాక్షి మండలంలోని చోళ సముద్రం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఆయన జిల్లాలోనే సీనియర్ ప్రధానోపాధ్యాయుడు. దీంతో ప్రస్తుతం ఖాళీగా ఉన్న పెనుకొండ ఉప విద్యాధికారి పోస్టుకు ఆయనను ఇన్‌ఛార్జిగా నియమించారు.



విజేత జట్టుకు బహుమతులు అందిస్తున్న అథితులు


ఎన్‌బీకే క్రికెట్ టోర్నమెంట్ విజేత గ్రీన్‌సిక్సర్

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఎంజీఎం క్రీడా మైదానంలో జరిగిన ఎన్‌బీకే టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గ్రీన్‌సిక్సర్స్ టీమ్ విజేతగా నిలిచింది. ఈనెల 4 నుంచి ప్రారంభమైన పోటీలు సోమవారం వరకు కొనసాగాయి. పోటీల్లో ఎస్‌డీజీఎస్ కళాశాల జట్టు, గ్రీన్‌సిక్సర్ జట్లు తలపడగా గ్రీన్‌సిక్సర్ జట్టు విన్నర్స్, ఎస్‌డీజీఎస్ కళాశాల జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. పోటీల్లో గెలుపొందిన జట్లుకు మాజీ మున్సిపల్ ఛైర్మన్ విద్యాసాగర్, కౌన్సిలర్లు రెహమాన్, రాంమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగాధర్‌లు ట్రోఫీ, రూ.10వేలు, రూ.5 వేలు నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అతిథులు మాట్లాడుతూ ఇలాంటి క్రీడాపోటీలు నిర్వహించటం ద్వారా క్రీడాకారులు తమ నైపుణ్యం ప్రదర్శించి మరింత ఉన్నత స్థాయికి వెళ్లేందుకు దోహదపడతాయన్నారు.

జయ కృష్ణా.. ముకుందా.. మురారి!



చిలమత్తూరులో ఊరేగింపుగా వెళుతున్న వాల్మీకులు




ట్రాక్టర్‌పై శ్రీకృష్ణుడు



ఆర్కిడ్ జూనియర్ ప్రీస్కూలులో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: శ్రీకృష్ణాష్టమి వేడుకలను పట్టణ ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా పలు పాఠశాలలు, ఇళ్లల్లో చిన్నారులను శ్రీకృష్ణ, రాధల వేషధారణల్లో అలంకరించారు. డీబీ కాలనీలోని చిన్మయ విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి జరుపుకొన్నారు. విద్యాలయానికి చెందిన విద్యార్థులు శ్రీకృష్ణ వేషధారణలో హాజరుకాగా వారికి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రధానాచార్యులు శ్రీనివాస్‌రఘురాం తదితరులు పాల్గొన్నారు. నానెప్పనగర్‌లోని ఆర్కిడ్ జూనియర్ ప్రీస్కూల్‌లో చిన్నారులకు శ్రీకృష్ణ, రాధ పోటీలు నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ గురుప్రసాద్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



చౌళూరులో ఉట్టికొడుతున్న చిన్నారులు

గజవాహనంలో ఊరేగిన వేణుగోపాలుడు


హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: వేణుగోపాల స్వామి బ్రహ్మరథోత్సవంలో భాగంగా సోమవారం హనుమద్వాహనం, గజవాహనాల్లో స్వామివారి ఉత్సవ మూర్తులను ఊరేగించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు ఉదయం సుప్రభాత సేవ, ప్రాకారోత్సవం నిర్వహించి హనుమద్వాహనము, గజవాహనాల్లో ఊరేగించారు. మంగళవారం శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని శ్రీకృష్ణ తులాభారం, సాయంత్రం 5 నుంచి 10 సంవత్సరాల వయసున్న పిల్లలకు వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహించనున్నారు.

ఆకట్టుకున్న ఉట్టికొట్టే వేడుక

చౌళూరు (హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా చౌళూరు గ్రామంలో సరస్వతీ విద్యామందిరం విద్యార్థులు కృష్ణుడి వేషధారణలతో సోమవారం నిర్వహించిన ఉట్టికొట్టే వేడుక అందరినీ ఆకట్టుకుంది. కృష్ణ వేషధారణలు, గోపికలతో వందమంది విద్యార్థులు వీధుల్లో ఊరేగింపుచేశారు. అనంతరం కోలాటం, భరతనాట్యం, అభినయ గేయాలు అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు మధుసూదనరావు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుక

చిలమత్తూరు, న్యూస్‌టుడే: మండల ప్రజలు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, సహస్రనామార్చన, కుంకుమార్చన, స్వామివారికి వివిధ రకాల పూలతో అలంకరణ, ప్రత్యేక పూజలు జరిగాయి. మండలంలోని వాల్మీకులు అందరూ చిలమత్తూరుకు చేరుకుని అక్కడ స్వామివారిని ట్రాక్టర్‌పై అలంకరణ చేసి ఊరేగింపుగా తీసుకెళ్లారు. దిగువ బస్టాండు నుంచి ఎగువ బస్టాండు వరకు ట్రాక్టర్‌పై స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా ట్రాక్టర్‌పై ఊరేగింపు కొనసాగింది. ప్రతి ఇంటి ముగింటకు ట్రాక్టర్ వెళ్లినప్పుడు మహిళలు పసుపు, కుంకుమ, టెంకాయ, కర్పూరం, అగరుఒత్తులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేయించుకున్నారు. చిన్నారులకు కృష్ణుడు వేషాలు వేయించి అందంగా తయారు చేశారు. సాయంత్రం నుంచి భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సొదరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



జై జవాన్.. నీకు సలామ్!

పగలు, రాత్రి అన్నది లేకుండా నిరంతరం దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసే సరిహద్దులోని మన సైనికుల స్ఫూర్తిని ప్రతిబింబించేలా హిందూపురంలోని పాండురంగనగర్‌లో ఉన్న ఓం క్రియేషన్స్ ఆర్ట్ స్కూలు వ్యవస్థాపకురాలు, చిత్రలేఖన ఉపాధ్యాయిని వి.సరస్వతి 365 జెండాల ఆకృతులతో 70వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రత్యేక కళాకృతిని రూపొందించారు.

- న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

పలువురిపై కేసు నమోదు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: నిన్నటి రోజున ప్రైవేటు బస్సు డ్రైవర్‌పై దాడి చేసిన కొంత మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జమాల్‌బాష తెలిపారు. సోమవారం ఎస్సై జమాల్‌బాష మాట్లాడుతూ ఆదివారం హిందూపురం నుంచి చిక్‌బళ్లాపురం వెళ్లే ప్రైవేటు బస్సు డ్రైవర్‌పై చేయి చేసుకున్న కొంతమందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వారిలో ఇంతవరకు రాము, అతడి అనుచరులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మరి కొంతమంది గ్రామం నుంచి వెళ్లిపోయినట్లు వివరించారు. మిగిలిన వారిని కూడా పట్టుకుంటామని చెప్పారు.

రహదారులే చెత్త దిబ్బలు!

మోతుకపల్లి (హిందూపురం పట్టణం), న్యూస్‌టుడే: రౌతు మెత్తనయితే గుర్రం మూడు కాళ్ల మీద నడిచినట్లు... పారిశుద్ధ్య విభాగాన్ని పట్టించుకోనే వారే లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారింది. ఈ విభాగంలో అధికారులు లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో పారిశుద్ధ్యం పడకేసింది. ఇప్పటికే పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. మురుగు కాలువలను శుభ్రం చేయడం మానేశారు. కేవలం బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించిన వాటిని శుభ్రం చేయించడం, ఫోటోలు తీసి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పంపడానికి పరిమితమవుతున్నారు. మిగిలిన ప్రాంతాలను పట్టించుకోవడం లేదని తీవ్ర స్థాయిలో ఫిర్యాదులు వస్తున్నా.. అధికారుల్లో కదలిక లేదు. మరో వైపు పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులో వేయకుండా సమీపంలోని రోడ్డు పక్కన వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం దుర్గంధభరితంగా మారింది. ఈ ప్రాంతమంతా హిందూపురం- పరిగి ప్రధాన రోడ్డులోనే ఉండటంతో ప్రయాణికులు అల్లాడిపోతున్నారు. ఈ రహదారిలో ముక్కు మూసుకొని ప్రయాణించాల్సి వస్తోంది. డంపింగ్ యార్డులోకి వాహనాలు వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉందని చెప్పే అధికారులు, ఇదే చెత్తను మళ్లీ డంపింగ్ యార్డులోకి వేయడానికి ప్రత్యేకంగా పొక్లెయిన్‌ను పిలిచి పని చేయించడం రివాజుగా మారింది. దీనికోసం రూ.లక్షకు పైగా వెచ్చిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు పారిశుద్ధ్య విభాగంపై దృష్టి సారించి పరిస్థితి చక్కదిద్దాల్సిన అవసరం ఉంది.



రోడ్డు పక్కన, రహదారిపైన పడేసిన చెత్త

హిందూపురం

నైతిక విలువలతోనే ఆరోగ్యవంతమైన సమాజం

మలుగూరు (హిందూపురం గ్రామీణం): నీతి, నైతిక విలువలకు ప్రాధాన్య మిచ్చి ప్రతి ఒక్కరూ నడుచుకుంటే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుం దని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ చైతన్య మురళి విద్యార్థులకు ఉపదేశించారు. మలుగూరులో సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల, కళాశాలను ఆయన సోమవారం సందర్శించి అక్కడి విద్యార్థులతో కలిసి సంభాషించారు. గౌతమ బుద్ధుడు, జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ వంటి మహనీయుల విలువలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తయారై దేశానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగమణి, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులకు మహనీయుల పుస్తకాలను ప్రదానం చేశారు.


విద్యార్థికి బహుమతి అందజేస్తున్న చైతన్య మురళి

సిద్ధమైన గణనాథుల విగ్రహాలు

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలో బొజ్జగణపయ్యల తయారీ జోరుగా సాగుతోంది. పండుగకు ఐదు నెలలు ముందు నుంచే గణనాథుల ప్రతిమలను తయారు చేస్తున్నారు. ఈ నెల 25న వినాయక చవితి పండగను పురస్కరించుకుని గ్రామాల్లో బొజ్జ గణపయ్యలను ప్రతిష్ఠించేందుకు వినాయక సేవా సమితి సభ్యులు వేలకు వేలు పెట్టి గణనాథులను తరలిస్తున్నారు. రెండు అడుగుల నుంచి 12, 14 అడుగుల మేర వివిధ కళాకృతుల్లో రూపొందించిన వినాయకుడి ప్రతిమలు వివిధ రంగుల్లో చూడముచ్చటగా ఉన్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా గణనాథుల విగ్రహాల విక్రయాలు ఆశాజనంగా లేవని తయారీదారులు పేర్కొంటున్నారు. పండగకు ఒక రోజు ముందు మాత్రమే గణనాథులు అమ్ముడవుతాయని, ఈ ఏడాది పెట్టుబడులు దక్కితే చాలని అంటున్నారు.


రంగులు అద్దుతున్న నిర్వాహకుడు


రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపిక

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో ఈ నెల 12, 13 తేదీల్లో అండర్ 15 జిల్లా స్థాయి జూడో పోటీల్లో పట్టణంలోని సీ-మ్యాన్ కరాటేలో శిక్షణ పొందిన టీఏ ఉజ్వల్ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు కరాటే శిక్షకులు పి.రఫిక్ అహ్మద్ తెలిపారు. 55 కేజీల విభాగంలో ఉజ్వల్ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈనెల 20న జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఆర్డీటీ స్టేడియంలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

పోలీస్‌మెరిట్ అవార్డుకు పురం కానిస్టేబుల్ ఎంపిక

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణ ఒకటో పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ జి.రామును పోలీస్ మెరిట్ అవార్డుకు ఎంపిక చేశారు. 70వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం పరేడ్ ఆవరణలో నిర్వహించే వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉమామహేశ్వరావు, జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, ఎస్పీ అశోక్‌కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోనున్నారు. ఇటీవల దొంగనోట్ల కేసు, పట్టణంలో మసీదు సంఘటనలో కానిస్టేబుల్ రాము నిందితులను పట్టుకోవటంలో కీలక పాత్ర పోషించాడు. అతడి సేవలు గుర్తించిన జిల్లా ఎస్పీ పెనుకొండ డివిజన్ నుంచి ఎంపిక చేసినట్లు వివరించారు.


జి.రాము

















పోలీసులకు సేవా పతకాలు

ఆర్కేనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి పోలీసు ఉత్తమ సేవా పతకాలు జిల్లాలో ముగ్గురు అందుకోనున్నారు. మూడో పట్టణ సీఐ వెంకటేశ్వర్లు, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, ఏఆర్ కానిస్టేబుల్ చిన్న మహబూబ్‌బాష ఎంపికయ్యారు. అలాగే ఏపీ పోలీసు సేవా పతకం ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, సీఐ కృష్ణమోహన్ (అనంత గ్రామీణం), ఏఎస్ఐలు నారాయణ (హిందూపురం గ్రామీణం), పి.రాజశేఖర్ (అనంత ఒకటవ పట్టణం), షఫివుల్లా(హెచ్‌సీ, ఎస్‌బీ), కొండారెడ్డి(ఏఆర్, హెడ్‌కానిస్టేబుల్), జాన్సన్, (పీసీ అనంత రెండో పట్టణం), హెడ్‌కానిస్టేబుళ్లు రమేష్(సీసీఎస్), దౌడ్(డీసీఆర్‌బీ), త్రిలోక్‌నాథ్(అనంత రెండో పట్టణం), జయరాముడు(ఎస్‌బీ), కానిస్టేబుళ్లు వెంకటేశులు(గుంతకల్లు గ్రామీణం), రామయ్య(ఓడీ చెరువు) అందుకోనున్నారు.

ప్రతిభా పురస్కారాలు వీరికే..!

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా పలువురు ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రాజేంద్రనాథ్ యాదవ్(ఇటుకలపల్లి), హరినాథ్(ధర్మవరం పట్టణం), ఈదుర్‌బాష(హిందూపురం 1వ పట్టణం), ఎస్సైలు రాజశేఖర్‌రెడ్డి(కొత్తచెరువు), హరినాథరెడ్డి(గాండ్లపెంట), శేఖర్(డీ.హీరేహాళ్), ఆంజనేయులు(తాడిపత్రి), లక్ష్మీనారాయణ(అనంత ట్రాఫిక్), రమణ(కమ్యూనికేషన్లు), నిరంజన్‌రావు(ఏఆర్), నాగేశ్వరరావు(ఏఆర్ఎస్సై), హెడ్‌కానిస్టేబుళ్లు షేక్షావలి(గుంతకల్లు 1వ పట్టణం), వెంకటనారాయణ(కసాపురం), శ్రీనివాసులు(ఎస్‌బీ), వెంకటేశ్‌నాయక్(ఏఆర్), కానిస్టేబుళ్లు ఫిరోజ్(అనంత మూడో పట్టణం), హర్షవర్ధన్‌రాజ్(కదిరి), ఈశ్వరయ్య(కళ్యాణదుర్గం), రాము(హిందూపురం 1వ పట్టణం), నరేంద్ర(పుట్టపర్తి), నరసింహులు(పెద్దవడగూరు), రంజిత్‌కుమార్(సీసీఎస్), నారాయణస్వామి(ఎస్‌బీ), భాను ప్రకాశ్‌రెడ్డి(ఏఆర్), స్పెషల్ పార్టీ కానిస్టేబుళ్లు ఆదినారాయణ, ప్రభాకర్ తదితరులు ప్రతిభా పురస్కారాలు అందుకోనున్నారు.



ఆ బాల గోపాలం



చిన్నారుల కోలాటం

ముకుందా.. మురారీ

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రాంగణలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సందడిగా సాగాయి. యువత కదిలొచ్చింది. ఉట్టి కొట్టడానికి ఉత్సాహం చూపారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు. ఎస్కేయూ ఉపకులపతి రాజగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని యువతలో ఉత్సాహాన్ని నింపారు.

\- న్యూస్‌టుడే, ఎస్.కె.విశ్వవిద్యాలయం



ఉట్టి కొడుతున్న యువత

16 నుంచి సమ్మె

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా ఉద్యోగులను (జీడీఎస్) ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతన సవరణ చేయాలని కోరుతూ ఈనెల 16 నుంచి దేశవ్యాప్తంగా సమ్మె బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. దీంతో గ్రామీణ పోస్టాఫీసుల్లో ఖాతాదారుల సేవలకు అంతరాయం కలగనుంది. జిల్లాలో 850 బ్రాంచి పోస్టాఫీసుల్లో పనిచేస్తున్న సుమారు 2వేల మంది సమ్మెలోకి వెళ్లనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు, వేతన సవరణ తదితర అంశాలపై అధ్యయనం చేయడానికి కేంద్రం కమలేష్ కమిటీని నియమించింది. ఈ కమిటీ కేంద్రానికి ఇచ్చిన నివేదికను బహిరంగ పరచకుండా కొంత కాలంగా జాప్యం చేస్తున్నారు. ఆగస్టు 15లోగా కమిటీ నివేదికను బహిరంగ పరచాలని, లేని పక్షంలో 16 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని జీడీఎస్ ఉద్యోగులు కేంద్రాన్ని హెచ్చరించారు. అయినా కేంద్రం స్పందించని కారణంగా సమ్మెకు దిగాల్సిన పరిస్థితి వచ్చిందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ తెలిపారు.

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం

కదిరి పట్టణం: శ్రీఖాద్రీలక్ష్మీనారసింహుడి ఆలయంలో మంగళవారం ఉదయం 5 గంటల నుంచి భక్తులకు స్వామి వారి దర్శనం ఉంటుంది. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య 25 అభిషేకాలు, 17స్వర్ణకవచసేవలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 11గంటల వరకు స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. తిరిగి సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8 వరకు భక్తులకు స్వామి వారి దర్శనం కొనసాగుతుంది. స్వామివారి నిత్యాన్నదానంలో సోమవారం 597 మంది భోజనం చేశారు. ఆలయంలో బసచేసేందుకు 30 గదులను రిజర్వుచేసుకున్నట్లు ఆలయవర్గాల సమాచారం. మంగళవారం సాయంత్రం ఆలయంలో వెండిరథ ప్రాకారోత్సవం నిర్వహిస్తారు.

హార్టిసెట్‌లో మడకశిర ఉద్యాన విద్యార్థుల ప్రతిభ

మడకశిరగ్రామీణం, న్యూస్‌టుడే: మడకశిర పాతలింగారెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హార్టిసెట్‌లో మొదటి 10 ర్యాంకుల్లో 7 ర్యాంకులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరచారు. ఎస్.మునికుమార్ 2వర్యాంకు, జి.త్రివేణి 3, ఎంఎస్.సుమ 4, బీఆర్.వాసవిదేవి 5, కె.సుజాత 6, పీఎస్.అఖిల 9, జి.స్వాతి 10వ ర్యాంకులు సాధించి రాష్ట్రంలోనే మడకశిర ఉద్యాన కళాశాలకు పేరు తీసుకువచ్చారు. అంతేకాకుండా ఇదే కళాశాలలో చదువుతున్న బి.భువనేశ్వరి 13వర్యాంకు, పి.చందన 14, ఎంఆర్.రమ్యకుమారి 15, కె.హరిత 16వ ర్యాంకులు సాధించారు. కళాశాలలో 11మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడంతో సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డా.వి.రమణ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

18లోగా ఆర్ఎంఎస్ఏ నిధుల వివరాలివ్వాలి

అనంతపురం విద్య,న్యూస్‌టుడే: జిల్లాలోని ఆర్ఎంఎస్ఏ నిధులను పొందిన ఆయా పాఠశాలల బాధ్యులు ఈనెల 18లోగా నిధుల వినియోగం వివరాలు ఇవ్వాలని డీఈఓ లక్ష్మినారాయణ తెలిపారు. 2015, 2016, 2017 సంవత్సరాలకు సంబంధించిన వివరాలను ప్రత్యేకమైన నమూనాలో డీఈఓ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. వివరాలు ఇవ్వని పాఠశాలల వారికి 2018 ఆర్థిక సంవత్సరానికి నిధులు నిలుపుదల చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డీఈఓ హెచ్చరించారు.

కియా.. మొర్రో!



నిర్మాణంలో ఉన్న ఇల్లు

మారనున్న కూలీల భవిత

ఎర్రమంచి రెవెన్యూ గ్రామంలో కియా కార్ల తయారీ పరిశ్రమ రాకతో పట్టణంలోని చిరు వ్యాపారులు, భవన నిర్మాణ కార్మికులు, నిరుద్యోగులకు పరిశ్రమ నిర్మాణ పనుల్లో ఉపాధి లభించే అవకాశం ఉంది. పరిశ్రమల రాకతో పెనుకొండ ప్రాంతంలో ఇంటి అద్దెలపై తీవ్ర ప్రభావం చూపనుంది. యజమానులకు లాభం చేకూరనుంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో చాలా మంది బెంగళూరుకు వలస వెళ్లి అక్కడ భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తున్నారు. పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభమైతే వలస కూలీలందరూ వెనక్కి వచ్చి కుటుంబంతో కలిసి స్వగ్రామంలోనే పనులు చేసుకొంటామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అనుబంధ సంస్థలతో మరింత విలువ

కియా పరిశ్రమకు అనుబంధంగా వందలాది చిన్న పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాంతంలోని భూముల విలువ రెట్టింపవుతుంది. ఇప్పటికే రెండు అనుబంధ పరిశ్రమల కోసం ఎర్రమంచిలో భూములు పరిశీలించారు. మరో సంస్థ ఇప్పటికే గుట్టూరులో భూమి కొనుగోలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించింది. ఇక్కడ స్థానిక యువకులు 10 మంది వరకు ఉపాధి పొందుతున్నారు. పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ యువత ఉపాధికి కొదవలేకుండా పోతుంది.

పంచాయతీకి ఆదాయం

ప్రస్తుతం ఎర్రమంచి పంచాయతీకి ఏటా రూ.1.30 లక్షలు పన్ను రూపంలో ఆదాయం వస్తోంది. కియా పరిశ్రమకు అనుబంధంగా పని చేసే పరిశ్రమలు ఏర్పాటైతే పంచాయతీ ఆదాయం మరింత పెరుగుతుంది. సాధారణంగా ప్రతి ఐదేళ్లకో సారి ఐదు శాతం పన్ను పెంచుతారు. 2018లో ఐదు శాతం పెంచితే ఎర్రమంచి పంచాయతీకి అదనంగా సమకూరనుంది. పరిశ్రమలు ఏర్పాటైతే ఆదాయం 10 రెట్లు పెరిగే అవకాశం ఉంటుంది. గ్రామపంచాయతీలో ఇళ్లు, స్థలాల విలువలు పెరుగుతున్నాయి. మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయి.

(మొదటి పేజీ తరువాయి) బదిలీపై వస్తున్న ఉపాధ్యాయులు భయపడుతున్నారు. హిందూపురం, అనంతపురంలో నివాసానికి మొగ్గు చూపుతున్నారు. కొంత ఇబ్బంది ఎదుర్కొన్నా తక్కువ అద్దెకు ఇల్లు దొరుకుతుండటంతో పెనుకొండ నుంచి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న హిందూపురం, 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న అనంతపురంలో ఇల్లు చూసుకుంటున్నారు. అద్దె చెల్లిస్తున్న విషయం గురించి పేపర్లో వస్తే యజమాని ఇల్లు ఖాళీ చేయిస్తాడని కొందరు వివరాలు వెల్లడించేందుకు వెనకడుగు వేస్తున్నారు.

అద్దెలు పెంచడం సరికాదు


- రామమూర్తి, ఆర్డీవో, పెనుకొండ



ఇంటి యజమానులు లేనిపోని అపోహలు పెట్టుకొని ఉన్నపళంగా ఇంటి అద్దెలు పెంచటం సరికాదు. ఇష్టారాజ్యంగా వ్యవహరించి సామాన్యులను ఇబ్బందులకు గురి చేయటం మంచిది కాదు. తర్వాత ఇబ్బందులు ఎదుర్కోవద్దు.

హిందూపురం వెళుతున్నాం

- ప్రకాశ్‌రావు, జీవీసీ కాలనీ



ప్రస్తుతం ఉన్న ఇంటికి రూ.ఎనిమిది వేలు అద్దె చెల్లిస్తున్నా. రెండు నెలల నుంచే అద్దెలు పెరుగుతాయని చర్చ మొదలైంది. ఇదే సమయంలో మా ఆవిడకు హిందూపురం సమీపంలోని బసవనపల్లికి బదిలీ అయ్యింది. హిందూపురంలో అద్దె తక్కువగా ఉంటుందని అక్కడికి కుటుంబాన్ని మారుస్తున్నాం. చిరుద్యోగులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. అద్దెలు నియంత్రిస్తేనే అందరికి అనుకూలం.

ఉన్నపళంగా పెంచితే ఎలా?

- ఎస్.పి.బి.వలి



ఆరేళ్ల కిందట పెనుకొండకు వచ్చినప్పుడు రూ.ఐదు వేలకు అద్దెకు ఇల్లు తీసుకొన్నా. ప్రస్తుతం రూ.ఏడు వేలు చెల్లిస్తున్నా. నాలుగు నెలల కిందట కియా పరిశ్రమ వస్తోందని, ఇంటి అద్దె పెంచాలని యజమాని అంటున్నారు. ఆగస్టు నుంచి రూ.20 వేలు అద్దె చెల్లిస్తే ఉండాలని, లేదంటే ఖాళీ చేసి వెళ్లాలని యజమాని ఒత్తిడి చేస్తున్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలో సైతం ఇంత మొత్తంలో ఇంటి అద్దె ఉండదు. ఉన్నపళంగా వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది.



మృతి చెందిన అంజినప్ప



బోల్తా పడిన వ్యాన్

వ్యాను బోల్తా.. ఒకరి మృతి

మరో నలుగురికి గాయాలు

నాగసముద్రం (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: అతివేగంగా వెళుతున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన చెన్నేకొత్తపల్లి మండలంలోని నాగసముద్రం బస్టాండు వద్ద సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై మహ్మద్‌రఫీ తెలిపిన వివరాల మేరకు.. సోమందేపల్లి మండలం ఈదులబలాపురం గ్రామానికి చెందిన అంజినప్ప(35), బాబయ్య, శ్రీనివాసులు, సరోజమ్మ, అనితమ్మలు బాగేపల్లి నుంచి కూరగాయలను కొనుగోలుచేసి, వాటిని విక్రయించేందుకు ధర్మవరం వెళుతున్నారు. నాగసముద్రం వద్దకు రాగానే వేగంగా వెళుతున్న వ్యాన్ రహదారి పక్కన ఉన్న గుంతలోకి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అంజినప్ప ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. మిగిలిన నలుగురు తీవ్రంగా గాయపడటంతో అత్యవసర వాహనంలో ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రామగిరి సర్కిల్ సీఐ యుగంధర్, ఎస్సైలు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వాహనచోదకుడు మల్లి పరారయ్యాడు. వ్యాన్‌లోని కూరగాయలన్నీ చిందరవందర అయ్యాయి.


వ్యభిచార కేంద్రంపై పోలీసుల దాడి.. ఫ్లాట్ సీజ్

ముగ్గురు నిర్వాహకులు, ఇద్దరు విటులు అరెస్టు

సైదాబాద్, న్యూస్‌టుడే: ఓ ఫ్లాట్‌లో వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో సైదాబాద్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి ఆకస్మిక దాడులు చేసి ముగ్గురు నిర్వాహకులతో పాటు ఇద్దరు విటులను అరెస్టు చేశారు. మరో ఇద్దరు నిర్వాహకులు పరారయ్యారు. సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ కట్టు సత్తయ్య సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఐఎస్‌సదన్ డివిజన్ వినయ్‌నగర్ కాలనీలోని సూర్యా అపార్ట్‌మెంట్‌లోని 203 ఫ్లాట్‌ను సింగరేణి కాలనీకి చెందిన జనార్దన్ (35) పక్షం రోజుల క్రితం అద్దెకు తీసుకున్నాడు. అనంతపూర్ జిల్లా తాడిపత్రికి చెందిన సరాబ్ కేశవచారి అలియాస్ చిన్న (24)తో కలిసి ఫ్లాట్‌లో వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్నాడు. వీరితో మహబూబాబాద్ జిల్లాలోని పెనుగొండకు చెందిన అలువాల గణేష్ అలియాస్ శివారెడ్డి (23), గద్వాల జిల్లాలోని ఐజ గ్రామానికి చెందిన మురారి శ్రీనివాసులు (40), రాజమండ్రి పిఠాపురంలోని మిరగాల వీధికి చెందిన గజ్జల లక్ష్మీ (35) తదితరులు విజయవాడకు చెందిన 26 ఏళ్ల యువతితో వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేయడంతో జనార్దన్, కేశవచారి పరారయ్యారు. కేంద్రంలోని గణేష్, శ్రీనివాసులు, లక్ష్మీలను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు విటులు దిల్‌సుఖ్‌నగర్‌లో ఓ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న హయత్‌నగర్ నివాసి కేశగోని సుధాకర్ (35), పంజాగుట్ట లోని ఓ సంస్థలో అడ్మినిస్ట్రేటర్‌గా కొనసాగుతున్న వనస్థలిపురం నివాసి కోట విజయ్‌రెడ్డి (28)లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.2 వేల నగదు, 8 చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్న ఫ్లాట్‌ను సీజ్ చేశారు. విజయవాడకు చెందిన 26 ఏళ్ల బాధితురాలిని పునరావాస కేంద్రానికి తరలించారు. ఇదిలా ఉండగా మలక్‌పేట రాజా పరిధిలోని సలీంనగర్‌లో ఇటీవల వ్యభిచార కేంద్రంపై పోలీసులు దాడి చేసిన సమయంలోనూ గణేష్, శ్రీనివాసులు, కేశవచారి పరారయ్యారు.

సమాజంలో మార్పు తీసుకొచ్చేది రచయితలే

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: సాహిత్యాన్ని రచయితలు మార్పిడి చేసుకోవాలని ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం తీర్మానించింది. కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో విజయవాడలో రెండు రోజులుగా జరుగుతున్న 'ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం' సోమవారం సాయంత్రంతో ముగిసింది. ఈ సమావేశానికి ఈశాన్య భారతదేశానికి చెందిన ఏడు రాష్ట్రాలు, దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల రచయితలు పాల్గొన్నారు. రెండు రోజులుగా జరిగిన ఈ సమావేశంలో రచయితలు పలు అంశాలపై చర్చించారు. సాహిత్యం సమాజానికి ఎంత అవసరమనే విషయంపై పలువురు రచయితలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమాజంలో మార్పు తీసుకువచ్చే సత్తా రచయితలకు మాత్రమే ఉందని పలువురు రచయితలు పేర్కొన్నారు. కెహెచ్ కుంజో సింగ్ అధ్యక్షతన జరిగిన సమకాలీన సాహిత్య ధోరణులు అంశంపై మృదుల్ బోర్దోలాయ్ (అస్సామీ), కృష్ణ మానవల్లి (కన్నడ), సావిత్రి రాజీవన్ (మళయాళం), ఎన్.నాగమల్లేశ్వరరావు చర్చించారు.




ఉపవిద్యాశాఖాధికారులకు ఉత్తర్వులు అందజేస్తున్న డీఈఓ లక్ష్మీనారాయణ

ఇక విద్యా ప్రగతి

(మొదటి పేజీ తరువాయి) జడ్పీ హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్‌కు ప్రభుత్వ పాఠశాలకు చెందిన సస్సుక్కు, జడ్పీ ఉపవిద్యాశాఖాధికారిగా గుత్తి మండల విద్యాశాఖాధికారి వేణుగోపాల్, పెనుకొండ ఉపవిద్యాశాఖాధికారిగా నాగభూషణంను నియమించారు. ధర్మవరం ఉపవిద్యాశాఖాధికారి నియామకంపై స్పష్టత రాలేదు. డీఈఓ లక్ష్మీనారాయణ గుత్తి ఉపవిద్యాశాఖాధికారిగానూ కొనసాగుతున్నారు.

స్వచ్ఛ అడుగు.. పల్లె వెలుగు!



బత్తలపల్లి మండల కేంద్రం

(మొదటి పేజీ తరువాయి) అవసరమో గుర్తించి పంచాయతీరాజ్‌శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. పరిగి(పెనుకొండ), నార్పల (శింగనమల), పెద్దపప్పూరు (తాడిపత్రి), కసాపురం (గుంతకల్లు), ఉరవకొండ, డి.హీరేహాళ్ (రాయదుర్గం), కుందుర్పి (కళ్యాణదుర్గం), ఆత్మకూరు (రాప్తాడు), బత్తలపల్లి (ధర్మవరం), లేపాక్షి (హిందూపురం), అమరాపురం (మడకశిర), ఓబుళదేవరచెరువు (పుట్టపర్తి), తలుపుల (కదిరి)ను ఎంపిక చేశారు.

కిలోమీటరుకు రూ.25 లక్షలు

ఒక్కో ప్రాంతంలో గరిష్ఠంగా 15 కిలోమీటర్ల మేర కాలువలకు ప్రతిపాదనలు పంపారు. కి.మీ.కు రూ.25 లక్షలు చొప్పున వెచ్చించనున్నారు. మొత్తంగా ఆయా కేంద్రాల్లో 200 కి.మీ. మేర రూ.50 కోట్ల నిధులతో భూగర్భ కాలువ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కొన్నిచోట్ల 15 కి.మీ.కంటే తక్కువ కాలువలు ఉన్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. పరిగిలో 9.5 కి.మీ.లు, పెద్దపప్పూరులో 8., డి.హీరేహాళ్ 11, కళ్యాణదుర్గం 10, కసాపురం 9, బత్తలపల్లి 10, ఓబుళదేవరచెరువులో 13.75 కి.మీ. మేర కాలువలు ఉన్నాయి. భూగర్భ కాలువ పనులు చేపడితే.. వందశాతం స్వచ్ఛత సాధించవచ్చు. ఈ నిధులను ఉపాధి హామీ పథకం నుంచి వెచ్చించనున్నారు. ప్రతిపాదనల దస్త్రం పంచాయతీరాజ్‌శాఖ నుంచి ఈఎన్‌సీకి అక్కడి నుంచి ప్రభుత్వానికి వెళ్లింది. 5 వేలకుపైగా జనాభా ఉన్న పంచాయతీలను, అందులోనూ మండల కేంద్రాలను ఈ జాబితాలో ఎంపిక చేశామని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే పనులు చేపడతామని జిల్లా పంచాయతీరాజ్‌శాఖ పర్యవేక్షక ఇంజినీర్ సుబ్బారావు 'ఈనాడు'కు తెలిపారు.



స్వాతంత్ర్య వేదిక.. చైతన్య దీపిక

నారీ శక్తి.. అనితర దీప్తి



మహోన్నత వ్యక్తుల ఆలోచనల మేరకు చెన్నేకొత్తపల్లి మండలంలోని టింబక్టు సంస్థ మహిళల ఆర్థిక, సామాజిక, కుటుంబ వికాసానికి తోడ్పాటునిస్తోంది. ఆర్థిక ప్రగతి సాధిస్తేనే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని, ఆ విధంగా మహిళలను ప్రోత్సహించేందుకు చెన్నేకొత్తపల్లి, రామగిరి, పెనుకొండ, రొద్దం మండలాల్లో పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా రుణాలను అందించి జీవనోపాధులకు చేయూతనందిస్తోంది. నాలుగు మండలాల్లోని 175 గ్రామాలు, 765 పొదుపు సంఘాలు, 20973 మంది సభ్యులుగా కొనసాగుతున్నారు. సంఘాల ద్వారా పొదుపు కార్యకలాపాలు నిర్వహిస్తూ, పొదుపు నిల్వలకు అనుగుణంగా వ్యక్తిగత రుణాలు పొందుతున్నారు. తీసుకొన్న రుణాలను వ్యాపారం, పాడిపోషణ, చిన్నజీవాల పెంపకం, చేతివృత్తులు, చేనేత తదితర వాటికి వినియోగిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారు. నాలుగు మండలాల్లోని పొదుపు సంఘాల సభ్యులు సొసైటీల ద్వారా రూ.16 కోట్లు పొదుపు చేయగా, రూ.25 కోట్లకు పైగా రుణాలు పొందారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమై బయటి ప్రపంచం ఎరుగని మహిళలు, పొదుపు సంఘాల చొరవతో చైతన్యవంతులై సాధికారత వైపు అడుగులు వేస్తున్నారు.

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

మహిళలు చైతన్యమై ముందుకు సాగితేనే సమాజంలో వివక్ష రూపుమాపగలదు. తద్వారా అతివలు సమాజంలో ఉన్నతమైన స్థానాలకు చేరుకుని మహిళా సాధికారత సాధించగలరు.

- సరోజిని నాయుడు



'అహరహం దేశ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న సైనికులు.. తాను తిన్నా, తినకున్నా దేశంలోని ప్రజలందరికీ అన్నం పెట్టే రైతన్న.. ఇద్దరూ సంతోషంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుంది.

- మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి



రైతే.. రాజు



'జై జవాన్.. జై కిసాన్' సూక్తికి నిదర్శనగా టింబక్టు కలెక్టివ్ సంస్థ రైతుల అభ్యున్నతికి దశాబ్దంగా కృషి చేస్తోంది. వేరుసెనగ, వరి తదితర పంటలసాగుతో ఏటా నష్టపోతున్న అన్నదాతను ఆదుకునేందుకు సంప్రదాయ పంటలైన చిరుధాన్యం పంటల సాగును ప్రోత్సహిస్తోంది. సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై సభలు, సమావేశాల ద్వారా అవగాహన కల్పిస్తోంది. చీడపీడల నివారణ, భూమి సారవంతమయ్యేందుకు రైతులు అనుసరించే రసాయనిక పద్ధతులతో కలిగే దుష్ఫలితాలను వారికి విశదీకరించి, ప్రకృతిలో లభించే ఆకులు, అలములతో సేంద్రియ వ్యవసాయ సాగుకు ప్రోత్సహిస్తోంది. టింబక్టు సంస్థ ధరణి వ్యవసాయ, మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం ఏర్పాటు చేసి రామగిరి, రొద్దం, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని 60 గ్రామాల్లో 2113 మంది రైతులకు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో చిరుధాన్యపంటలైన కొర్ర, సజ్జ, బరిగ, ఆరిక, సామ, ఊదర, ఉలువ తదితర వాటి సాగును చేపడుతున్నారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన కషాయం, సేంద్రియ ఎరువుల తయారీ విధానంపై రైతులకు కార్యశాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కచ్చితమైన తూకాలతో, సరైన మద్దతు ధరతో కొనుగోలు చేస్తోంది. 2016-17 సంవత్సరంలో రైతుల నుంచి రూ.1.16 కోట్ల విలువ గల ధాన్యం సేకరించింది. వాటిని వాణిజ్య ఉత్పత్తులుగా మార్చి దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాలకు ఎగుమతి చేస్తోంది.

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

మహనీయుల మాటలు.. స్ఫూర్తిమంతమయ్యాయి. అడుగుజాడలు.. వెలుగు దివ్వెలయ్యాయి. సంకల్పం.. కలలను సాకారం చేశాయి. అనుభవం.. గమ్యాన్ని మార్చింది. స్వాంత్రంత్ర్య సమర యోధులను పలువురు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతున్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించారు. వ్యవసాయంలో ఆదర్శంగా నిలిచారు. మహిళా సాధికారత సాధించారు. స్వాంత్రంత్ర్య దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' కథనం.

శత శాతం అక్షరాస్యత



ప్రతి ఒక్కరూ విద్యావంతులైతే గ్రామం ఆదర్శంగా నిలుస్తుందనే మాటలను నిజం చేయడానికి ఆత్మకూరు మండలంలోని పి.యాలేరు గ్రామస్థులు 30ఏళ్ల కిందట నడుం బిగించారు. గ్రామంలో మొత్తం 579 కుటుంబాలు, 2,832 మంది జనాభా ఉన్నారు. స్వాతంత్ర్యం రాక ముందే ఈ గ్రామంలో లిటిల్ ఫ్లవర్ ప్రాథమికోన్నత పాఠశాల స్థాపించి బోధన చేపట్టారు. గ్రామ పెద్దలు కుటుంబంలోని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని నిర్ణయం తీసుకున్నారు. దశాబ్ద కాలం పూర్తయ్యే సమయానికి గ్రామస్థులందరూ విద్యావంతులుగా మారారు. ప్రస్తుతం ప్రతి కుటుంబానికి ఒకరు చొప్పున ఉద్యోగం చేస్తున్నారు. ఇందులో సగానికి పైగా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. వందశాతం అక్షరాస్యత సాధించినదిగా జిల్లాలో పేరు తీసుకువచ్చారు. గ్రామాన్ని వందశాతం అక్షరాస్యత సాధించడానికి కృషి చేసిన సాక్షరభారత్ కేంద్రం నిర్వాహకురాలు రామసుబ్బమ్మ 2012లో లఖ్‌నవూలో అప్పటి ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారి నుంచి పురస్కారం అందుకున్నారు.

- న్యూస్‌టుడే, ఆత్మకూరు

'మహిళలు విద్యావంతులుగా మారితే యావత్ కుటుంబం సంస్కార కేంద్రంగా విరాజిల్లుతుంది'

- రాజా రామ్మోహన్ రాయ్, సంఘ సంస్కర్త



స్వచ్ఛత... సాకారం

మహాత్ముడి పిలుపు మేరకు తాడిపత్రి పట్టణం స్వచ్ఛతకు మారుపేరుగా నిలిచింది. పచ్చదనానికి, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యమిస్తూ తాడిపత్రి పురపాలక సంఘం రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. 2016 ఏప్రిల్ 19 నుంచి బహిరంగ మల విసర్జనను పురపాలక సంఘం అధికారులు పూర్తి స్థాయిలో నిషేధించారు. పట్టణ పరిధిలో బహిరంగ మలవిసర్జన చేస్తున్న 22 ప్రాంతాలను గుర్తించి, నిషేధాన్ని నిక్కచ్చిగా అమలు పరిచారు. ప్లాస్టిక్ క్రయ విక్రయాలపై ఉక్కుపాదం మోపడం, చెత్తకుండీ రహిత వీధులను తీర్చిదిద్దడం, ఇంటింటా చెత్త సేకరణతో వచ్చిన చెత్త నుంచి సంపద సృష్టి, భూగర్భ మురుగు వ్యవస్థను పటిష్ఠంగా నిర్వహించడం వంటి అంశాలు కేంద్ర ప్రభుత్వాన్ని తాడిపత్రి పురపాలకం వైపు దృష్టిసారించేలా చేశాయి. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ఎంపికలో తాడిపత్రి పురపాలక సంఘం పురస్కారం అందుకుంది.

- న్యూస్‌టుడే, తాడిపత్రి (యాడికి)

'స్వేచ్ఛా భారత్ నుంచి స్వచ్ఛ భారత్ వైపు అడుగు వేయండి. ఎందుకంటే రాజకీయ స్వాతంత్ర్యం కంటే స్వచ్ఛమైన భారత దేశమే ముఖ్యమైనది'

- జాతిపిత మహాత్మాగాంధీ



బహిరంగ మలవిసర్జన రహితానికి చక్కటి తార్కాణం

'వస్త్ర పరిశ్రమకు చేనేత రంగమే మూలం. అది భారతీయ ఆత్మకు ప్రతీక'

- మహాత్మాగాంధీ



చేనేత మార్గదర్శి గాంధీ

ప్రతి పౌరుడు చేనేత మగ్గంపై తయారు చేసిన వస్త్రాలు ధరించాలని విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని స్వాతంత్ర ఉద్యమ సమయంలో గాంధీజీ పిలుపుతో ఖద్దరు, చేనేతమగ్గంపై తయారుచేసిన వస్త్రాలను ధరించడం ప్రజలు అలవరచుకున్నారు. ఆయన పిలుపు చేనేతకు ఊతమైంది. కార్మికులకు సరైన ఉపాధి లభించింది. స్వాతంత్ర ఉద్యమంలో చేనేత కార్మికులు, నాయకులు పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చేనేత పరిశ్రమ మరింత పురోగతి సాధించింది. 1947కు ముందు అనంతపురం జిల్లాలో రెండు వేల చేనేత మగ్గాలు ఉండేవి. ధర్మవరం, ఉరవకొండ, యాడికి, తాడిపత్రి, సోమందేపల్లి ప్రాంతాల్లో చరఖాలపై నూలు వడికి వస్త్రాలు మగ్గాలపై తయారు చేసేవారు. చేనేత మగ్గంపై పట్టువస్త్రాలు నేసే నైపుణ్యం కార్మికులు అందిపుచ్చుకోవడంతో మగ్గాలకు ప్రాధాన్యం సంతరించుకుంది. జిల్లాలో ప్రస్తుతం 50 వేల చేనేత మగ్గాలు ఉన్నాయి. వీటిపై నెలకు రెండు లక్షల చీరలు తయారు చేస్తున్నారు. జిల్లాలో 3 లక్షల మంది చేనేతరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ధర్మవరం చేనేత పట్టుచీరల వ్యాపారానికి కేంద్రబిందువుగా ఉంది. చేనేతమగ్గాలపై తయారైన పట్టుచీరలను కొనుగోలు చేసి వాటిని ఎగుమతులు చేస్తున్నారు. నెలకు రూ.10 కోట్లు చొప్పున ఏడాదికి రూ.120 కోట్ల మేర విలువైన పట్టుచీరల వ్యాపారం జరుగుతోంది. వ్యవసాయరంగం తర్వాత చేనేత రంగంపైనే అధికంగా ఆధారపడి జీవిస్తున్నారు.

- న్యూస్‌టుడే, ధర్మవరం



మగ్గంపై నేస్తున్న చేనేతకార్మికుడు

పిల్లలు.. ప్రతిరూపాలు







భారతమాత వేషధారణలో.. ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో.. భగత్‌సింగ్‌లా..

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ఈనాడు' ఆధ్వర్యంలో పామిడి కృష్ణవేణి ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ పోటీలు నిర్వహించింది. చిన్నారులు జాతీయ నాయకుల రూపంలో ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ మౌలిక అధ్యక్షతన అధ్యాపక బృందం విద్యార్థులతో వివిధ వేషధారణ చేయించింది.

- న్యూస్‌టుడే, పామిడి



జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు

నైతిక విలువలు పెంపొందాలని..
భారీ జెండా ప్రదర్శన


రొద్దం: ప్రతి ఒక్కరిలో జాతీయ భావం, దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించేందుకు భారీ జాతీయ జెండాను వివిధ ప్రాంతాల్లో ప్రదర్శిస్తున్నారు రొద్దంకు చెందిన దొంతి లక్ష్మీనారాయణ. ఏటా సొంత ఖర్చులతో జాతీయ జెండాను ప్రదర్శన చేస్తున్నారు. 2008లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా 630 అడుగుల జాతీయ జెండాను విద్యార్థులతో ప్రదర్శించారు. ప్రతి జనవరి 26, ఆగస్టు 15వ తేదీ వందల అడుగుల పొడవైన జాతీయ జెండాను వివిధ ప్రాంతాల్లో ప్రదర్శిస్తుంటారు. మంగళవారం (నేడు) కర్ణాటక లోని గదగ్‌లో రాజాచారి సంస్థ ప్రతినిధుల ఆహ్వానం మేరకు వెయ్యి అడుగుల త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శన చేస్తున్నట్లు తెలిపారు. హాసన్‌లో 1750, కునిగళ్లులో 1500 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శన చేస్తున్నట్లు పేర్కొన్నారు.



ప్రదర్శనకు సిద్ధం చేస్తున్న నిర్వాహకుడు, యువకులు







గుంతకల్లు - గుంటూరు మధ్య రెండు వరుసలు

● పనులకు రైల్వే అధికారుల పచ్చజెండా ● రంగంలోకి దిగిన తుదిసర్వే అధికారులు

గుంతకల్లు రైల్వే, న్యూస్‌టుడే : గుంతకల్లు - గుంటూరు మధ్య డబుల్‌లైన్ పనులను చేపట్టడానికి ఎట్టకేలకు తుది సర్వేచేసే అధికారుల బృందం రంగంలోకి దిగింది. వారు సికింద్రాబాద్ నుంచి వచ్చి గుంతకల్లు గేజ్ కన్వర్షన్ అధికారులతో చర్చలు జరిపి సర్వే చేపట్టారు. పనులను చేయడానికి రైల్వే బోర్డు రూ.3632 కోట్లు కేటాయించినా, టెండర్లను కొన్నింటిని పూర్తిచేసినా కూడా ఫైనల్ లొకేషన్ సర్వే కాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. మొత్తం 303 కి.మీ.ల పొడవున డబుల్‌లైన్ నిర్మించాల్సి ఉంది. అధికారులు నాలుగు నెలల కిందట దాదాపు రూ.260 కోట్లకు టెండర్లను నిర్వహించారు. కానీ, తుదిసర్వే కాకపోవడంతో పనులను గుత్తేదార్లకు అప్పగించలేదు. ఫలితంగా టెండర్లు, అంచనాలు, వంతెనల డ్రాయింగులు ఎక్కడికక్కడ ఉండిపోయాయి. తుది సర్వే పూర్తిఅయి వారు నిర్ధారణ చేసేవరకు పనులను ప్రారంభించడానికి వీలులేదు. ఫలితంగా పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఇప్పుడు సర్వే అధికారులు సర్వేచేస్తూ నివేదికలను అందిస్తూ ఉంటారని, అదేవిధంగా పనులను కూడా ప్రారంభిస్తామని అధికారవర్గాలు తెలిపాయి. గుంతకల్లు - దొనకొండ మధ్య గుంతకల్లు అధికారులు, దొనకొండ - గుంటూరు మధ్య గుంటూరు అధికారులు



గుంతకల్లు - గుంటూరు మధ్య ప్రస్తుతమున్న సింగిల్ ట్రాక్‌లో విద్యుదీకరణ

పనులను పర్యవేక్షించనున్నారు. ప్రస్తుతం ఉన్న సింగిల్ లైన్‌లో విద్యుదీకరణ పనులు జరుగుతున్నాయి, త్వరలో చేపడుతున్న డబుల్‌లైన్ పనులతో పాటు విద్యుదీకరణ పనులు కూడా సమాంతరంగా జరుగుతాయని అధికారులు వివరించారు. సికింద్రాబాదు రైల్వే అధికారులు రోజూ పనుల గురించి వాకబు చేస్తున్నారు.

16 వంతెనల నిర్మాణానికి రూ. 16 కోట్లు

గుంతకల్లు గేజ్‌కన్వర్షన్ కార్యాలయం పరిధిలో దొనకొండ - దిగువమిట్ట మధ్య 16 వంతెనలను నిర్మించడానికి రైల్వేబోర్డు రూ. 16 కోట్లు కేటాయించడంతో అధికారులు టెండర్ల ప్రక్రియను చేపట్టారు. గుంతకల్లు - దొనకొండ మొత్తం 158 లెవల్ క్రాసింగులు ఉన్నాయి. ఇందులో 80 లెవల్ క్రాసింగులను తొలిగించి వాటి స్థానంలో భూగర్భ వంతెలను నిర్మించాలని అధికారులు తీర్మానించారు.

మద్దికెర నుంచి బైపాస్‌లైన్ నిర్మాణం

ఆదోని, గుంటూరు, బళ్లారి రైల్వేలైన్లను కలుపుతూ మద్దికెర రైల్వేస్టేషన్ నుంచి గుంతకల్లు జంక్షన్‌లోకి బైపాస్‌లైన్ ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ఎనిమిది కిలోమీటర్ల ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు రూ. 50 కోట్లు కేటాయించాలని డివిజన్ అధికారులు ప్రణాళికను తయారుచేసి రైల్వే బోర్డుకు నివేదించారు. బైపాస్‌లైన్‌ను రైల్వే బోర్డు ఆరేళ్ల కిందటే మంజూరు చేసింది. అయితే పనులను చేపట్టటడంలో డివిజన్ అధికారులు జాప్యం చేస్తూ వస్తున్నారు. డి.ఆర్.ఎం.లు మారినప్పుడల్లా అలైన్‌మెంటులో మార్పులు చేస్తూ రావడంలో జాప్యం జరుగుతోంది. ప్రస్తుతం అధికారులు బైపాస్‌లైన్ పనులను గుంతకల్లు - గుంటూరు డబుల్‌లైన్ పనుల్లో భాగంగా చేయడానికి నిర్ణయించినట్లు సంబంధిత అధికారులు వివరించారు.



మాట్లాడుతున్న రవీంద్రనాథ్

కార్మికుల సమస్యలపై పోరుబాట

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరుబాటకు సిద్ధమవుతున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ తెలిపారు. అనంతపురంలోని వీకేభవన్‌లో నిర్వహిస్తున్న రాయలసీమ ప్రాంతీయ ఏఐటీయూసీ కార్యకర్తల శిక్షణా తరగతుల్లో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఐటీయూసీ కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్, ప్రైవేట్ రంగాలకు లబ్ధి చేకూర్చేందుకు చట్టాలను సవరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టేందుకు అన్ని కార్మిక, ప్రజా సంఘాలు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు తులసేంద్ర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మాణిక్యం మనోహర్, ఏఐటీయూసీ అనంతపురం, కర్నూలు, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, మునెప్ప, నాగసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

వాల్మీకుల సమస్యలపై పోరాటం

కమలానగర్, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించే వరకు పోరాటాలు చేస్తామని వాల్మీకి పాదయాత్ర కన్వీనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తో జూన్ 1న మంత్రాలయం నుంచి పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ జిల్లాల మీదుగా చేపట్టిన యాత్ర ఆగస్టు 9న ముగిసిందన్నారు. ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించామన్నారు. 65 లక్షల వాల్మీకులు ఉన్న రాష్ట్రంలో రూ.25 కోట్లు కేటాయించడం దారుణమన్నారు. అన్ని ఫెడరేషన్లకు ఎక్కువ మొత్తంలో కేటాయించారన్నారు. వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవితేజ, కొండమ్మ, పరమేష్, వాణిశ్రీ, మణి, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

నీలంపల్లి(బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మండల పరిధిలోని నీలంపల్లి గ్రామంలో లక్ష్మి(23) అనే వివాహిత ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్సై సుదాకర్‌యాదవ్ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన నాగరాజుకి 15 రోజుల కిందట కళ్యాణదుర్గానికి చెందిన లక్ష్మిని ఇచ్చి వివాహం చేశారు. లక్ష్మికి ఇదివరకే వివాహం అయింది. ఆమెకు ఇష్టం లేకున్నా బంధువులు బలవంతంగా నాగరాజుతో రెండో వివాహం చేశారు. రెండో వివాహం ఇష్టంలేని లక్ష్మి కొద్దిరోజులుగా అత్తాగారింట్లో బాధపడేవారు. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో లక్ష్మి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో విషయం తెల్సుకున్న బందువులు బోరున విలపించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇష్టంలేని వివాహం చేయడంతోనే మనస్తాపానికి గురైన లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చింది. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

మృతదేహం ఆచూకీ లభ్యం

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోట అటవీ ప్రాంతంలో ఈనెల 13న గుర్తించిన మృతదేహం ఆచూకీని గుర్తించినట్లు ఏఎస్సై వహీద్‌బాష తెలిపారు. బత్తలపల్లి మండలం అనంతసాగరం గ్రామానికి చెందిన ఈశ్వరయ్య(60)గా గుర్తించినట్లు చెప్పారు. ఆరు ఎకరాల పొలంలో బోర్లు వేయడంతో పంటలు సరిగా పండక తీవ్రంగా నష్టపోయి అప్పులపాలయ్యాడు. కుటుంబ సభ్యులు వివాహ వేడకకు వెళ్లిన సమయంలో.. ఇంటి నుంచి వెళ్లిపోయి ముచ్చుకోట సమీపంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఉపయోగపడని ఏటీఎంలు ఎందుకు?

కోవూరునగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ప్రజల అవసరాలకు ఉపయోగపడని ఏటీఎంలు ఎందుకని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రశ్నించారు. ఏటీఎం కేంద్రాల్లో డబ్బు లేకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం తెలుగుతల్లి విగ్రహం ఎదుట ఉన్న ఏటీఎం కేంద్రాల వద్ద ఆయా సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు వచ్చాయి. ముందస్తుగా అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పండగ వేళల్లో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. అన్ని ఏటీఎం వద్దకు నోక్యాష్ బోర్డులు కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, రమణ, మధు, జాన్సన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

18న జిల్లా మహాసభలు

కోవూరునగర్(అనంతపురం): రజకవృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ఈనెల 18న లలితకళాపరిషత్‌లో నిర్వహిస్తున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య తెలిపారు. సోమవారం స్థానిక వేణుగోపాల్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రజకవృత్తిదారులకు పరికరాలు ఇవ్వాలని, పక్కాఇళ్లను నిర్మించాలని కోరారు.

ఉద్యోగాలు భర్తీ చేయాలి

గుల్జార్‌పేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద సంఘ నాయకులతో కలిసి ఆయన మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చినా నెరవేర్చలేన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, బ్రహ్మ, గురుశేఖర్, సుదర్శన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేలో పనులు చేయకూడదని గుత్తేదారుల నిర్ణయం

గుంతకల్లురైల్వే (గుంతకల్లు), న్యూస్‌టుడే : ప్రభుత్వం గతనెల 1వ తేదీ నుంచి ప్రవేశపెట్టిన జి.ఎస్.టి.కి సంబంధించి రైల్వే ఉన్నతాధికారులు కచ్చితమైన నిర్ణయాన్ని ప్రకటించకపోతుండటంతో పనులను నిలిపివేయాలని తీర్మానించినట్లు డివిజన్‌లో గుత్తేదారులు ప్రకటించారు. ప్రభుత్వం పన్నును 8 శాతం నుంచి 18 శాతానికి పెంచడంతో వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. జి.ఎస్.టి.ని ప్రకటించకముందు టెండర్లు వేసిన వాటికి పాతవిధానాన్ని అమలు చేయాలని రైల్వే అధికారులను కోరుతున్నారు. ఈ విషయంగా రైల్వే అధికారులు నిర్ణయాన్ని ప్రకటించకపోవడంతో గుత్తేదారులు డివిజన్‌లో దాదాపు రూ.200 కోట్ల పనులను ఆపివేశారు. ప్రస్తుతం బిల్లులు చెల్లించడానికి జి.ఎస్.టి.ని అమలు చేయాలని అధికారులు తీర్మానించడంతో బిల్లులు తీసుకోవాడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం తీసుకొనే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని గుత్తేదారులు హామీ పత్రాలను రాసి తమకు అందజేయాలని అధికారులు కోరుతున్నారు. ఇందుకు వారు అంగీకరించడం లేదు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈనెల 20వ తేదీ నుంచి పనులను పూర్తిగా నిలిపివేసి డి.ఆర్.ఎం.కు వినతిపత్రాన్ని అందజేయాలని తీర్మానించినట్లు గుత్తేదారులు తెలిపారు.

ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు రోడ్డున పడుతున్నారని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఆంజనేయులు, రమేష్ డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం గడియా స్తంభం వద్ద ఆయా సంఘాల నాయకులు జాతీయ జెండాలను చేతపట్టుకుని అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇచ్చారని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటికో ఉద్యోగం ఇస్తామని, నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా హామీలు నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగులకు భరోసా కల్పించేందుకు రాష్ట్రంలో వెంటనే యూత్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ జిల్లాల్లో పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బాలకృష్ణ, నూరుల్లా, అలాం, రాజు, సతీష్, ఓబులేసు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాలతో అర్ధనగ్న ప్రదర్శన

బిల్లుల వివాదానికి ఏడాది

◆ గత స్వాతంత్ర్య ఉత్సవాలకు చేపట్టిన పనులు ◆ చెల్లింపులపై ఎడతెగని ఉత్కంఠ

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థలో బిల్లుల వివాదానికి కచ్చితంగా ఏడాదవుతోంది. గత ఏడాది రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవేడుకలు అనంత నగరంలో జరిగాయి. ఈ నేపథ్యంలో అనేక అభివృద్ధి, సుందరీకణ పనులు జరిగాయి. ఇందులో నామినేషన్ వర్కులు, శాఖాపరమైన పనులు, టెండరు పద్ధతిన పనులు చేపట్టారు. సందట్లో సడేమియా అన్న చందంగా కొన్ని పనులు చేయకుండానే బిల్లులు సమర్పించినట్లు విమర్శలొచ్చాయి. అలాగే చేసిన పనికి రెండింతలు బిల్లు దండుకొనేందుకు బిల్లులు సమర్పించినట్లు ఆరోపణలున్నాయి. ఈ అక్రమాలపై 'ఈనాడు' దినపత్రికలో అనేక కథనాలు కూడా వెలువడ్డాయి. దీంతో అప్పటి కలెక్టర్ బిల్లుల చెల్లింపు నిలుపు చేయాలని ఆదేశించారు. అలాగే చేసిన పనులపై ప్రజారోగ్య శాఖ ఎస్ఈతో విచారణ చేయించారు. మొత్తం 272 పనుల్లో ఎంబుక్కులు అందుబాటులో ఉన్న 172 పనులను మాత్రమే క్షేత్రస్థాయిలో విచారించారు. నివేదిక కలెక్టర్‌కి సమర్పించారు. ఆయన ఆ నివేదికను పురపాలకశాఖ సంచాలకులకు పంపించారు. ఆయన నివేదిక పరిశీలించి, తిరిగి నగరపాలక సంస్థకు పంపించారు. నగరపాలక ఎస్ఈతో తుది విచారణ జరిపించి బిల్లులు చెల్లించాలని డీఎంఏ సూచించారు. ఎస్ఈగా ఉన్న సత్యనారాయణ 140 పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ క్రమంలో ఆయనపై ఒత్తిళ్లు రావడంతో సెలవులో వెళ్లిపోయారు. ఆయన స్థానంలో పూర్తి బాధ్యతలపై ఎస్ఈగా నాగమోహన్‌ను నియమించారు. రెండురోజుల క్రితమే ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ తతంగం అంతా ఏడాది నుంచి సాగుతోంది. మళ్లీ స్వాతంత్ర్య దినోత్సవం రానే వచ్చింది. ఈ బిల్లుల వివాదంలో అయిదుగురు కమిషనర్లు బదిలీ అయ్యారు.



నగరపాలకసంస్థ కార్యాలయం

అప్పట్లో చేసిన పనులివే..

రాష్ట్రస్థాయి వేడుకలు ఘనంగా నిర్వహించే క్రతువులో నగరపాలకసంస్థ తరఫున సుమారు రూ.4 కోట్లు ఖర్చు చేశారు. ప్రధాన రహదారుల మధ్యలో డివైడర్ల నిర్మాణం, అందులో పచ్చిక, ప్రత్యేక మొక్కల ఏర్పాటు, కార్యాలయాలు, డివైడర్లకు రంగులు వేయడం, దేశనాయకుల విగ్రహాల వద్ద మరమ్మతులు, నగరమంతా విద్యుద్దీపాలతో అలంకరణ, సీసీ రోడ్ల నిర్మాణం, సంచార మరుగుదొడ్ల ఏర్పాటు, వేడుకలకు హాజరైన ప్రజలకు తాగునీటి సదుపాయం తదితర పనులు చేపట్టారు. వాటికి సంబంధించిన బిల్లులు నేటికి పెండింగ్‌లో ఉన్నాయి.

ఆందోళనలో గుత్తేదార్లు

చేసిన పనులకు బిల్లులు రాలేదని నగరపాలక గుత్తేదార్లు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అనేక సార్లు కార్పొరేషన్‌లో నిరసన, ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టారు. నిజాయితీగా చేసిన పనులకు బిల్లులు రాలేదని గుత్తేదార్లు వాపోతున్నారు. బిల్లులు చెల్లించని కారణంగా అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. మరికొన్ని ఆగిపోయాయి. పూడికతీత, గ్రాంటు నిధులతో తప్పా ఇతర టెండర్లు కూడా నిర్వహించలేదు. ఈ ఏడాదయినా వివాదాలు, అవినీతి, అక్రమాలు లేకుండా అభివృద్ధి జరగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.



ఫైనల్‌కు చేరిన ఆర్డీటీ హాకీ అకాడమీ జట్టు

హాకీలో ఆర్డీటీ జట్టు సత్తా

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ రోటరీ ఆధ్వర్యంలో జరుగుతున్న బెంగళూరు హాకీ లీగ్ పోటీల్లో ఆర్డీటీ అకాడమీ అండర్-17 విభాగం జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. సోమవారం జరిగిన సెమీఫైనల్ పోటీల్లో ఇండియా హైస్కూలు జట్టుపై 3-2 గోల్స్ తేడాతో విజయం సాధించింది. ఆట నిర్ణీత సమయంలో ఇరుజట్లు చెరో రెండు గోల్స్ చేయడంతో డ్రాగా ముగిసింది. పెనాల్టీ షూటౌట్‌లో కూడా అదే స్కోరు నమోదైంది. సడన్‌డెత్ ద్వారా ఆర్డీటీ జట్టు ఒక్క గోల్ ఎక్కువ సాధించడంతో విజయం వరించింది. బుధవారం ఫైనల్ పోటీ జరుగుతుంది. ఫైనల్లో డైస్ కుడిగి జట్టుతో ఆర్డీటీ తలపడుతుందని శిక్షకుడు లక్ష్మీనారాయణ తెలిపారు.

కాచిగూడ - కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లు

గుంటూరు రైల్వే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాచిగూడ - కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు సీనియర్ మండల వాణిజ్య అధికారి ఉమామహేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ రైలు(నెం.07452) ఈనెల 24న కాచిగూడలో 18.45 గంటలకు బయలుదేరి నల్గొండ 21.05, మిర్యాలగూడ 21.32, గుంటూరు 00.45, విజయవాడ 01.50, కాకినాడ 05.40 గంటలకు చేరుతుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07453) ఈ నెల 27న కాకినాడలో 18.10 గంటలకు బయలుదేరి కాచిగూడకు 05.00 గంటలకు వస్తుందని తెలిపారు.

కరవు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలి

లక్ష్మీనగర్(అనంతపురం),న్యూస్‌టుడే: రాయలసీమ రైతులను ఆదుకునేందుకు కరవు సహాయ చర్యలు చేపట్టాలని రాయలసీమ అభివృద్ధికమిటీ సబ్‌కన్వీనర్ ఓబులు తెలిపారు. సోమవారం ఆయన సీపీఎం జిల్లాకార్యదర్శి రాంభూపాల్‌తో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో 17.50 లక్షల హెక్టార్లలో విత్తనం వేయలేదని ఇందులో 75శాతం సీమ జిల్లాలోనే ఉందన్నారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో ఆగస్టు 15 నుంచి సెప్టెంబరు 30 వరకు ప్రచారోద్యమం చేపడుతున్నట్లు చెప్పారు.

375 మందికి అవార్డులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం 375 మందికి అవార్డులు అందజేయనున్నారు. ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థతో పాటు ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేయనున్నారు. వారిలో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛోఫెర్రర్, ఎకాలజీ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి, రెండో సంయుక్త కలెక్టర్ సయ్యద్‌ఖాజామోహిద్దీన్, హంద్రీనీవా చీఫ్ ఇంజినీరు కె.జలంధర్, ఎస్ఎస్ఎస్ఎస్ ఎస్ఈ సుధాకర్‌బాబు, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు పి.వి.శ్రీరామ్మూర్తి, సూక్ష్మ సాగునీటి పథక సంచాలకులు ఎం.వెంకటేశ్వర్లు, గ్రామీణ నీటిపారుదలశాఖ ఎస్ఈ బి.హరేరాంనాయక్, రవాణాశాఖ ఉప కమిషనర్ సుందర్‌వడ్డి, జిల్లా ఖజానా ఉప సంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వరశర్మ, పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ డి.శివశంకర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి టి.శివరాంప్రసాద్, డ్వామా పీడీ ఎ.నాగభూషణం, ఆర్డీవోలు కేఎస్.రామారావు, జి.రామ్మూర్తి, తదితరులకు అందజేయనున్నారు.

చినుకు పడితే..

రాయలచెరువే!

కనుచూపు మేర తటాకాన్ని తలపిస్తున్న ఈ దారి కింద సీసీ రోడ్డు ఉండడోయ్. మండల కేంద్రం యాడికి తర్వాత అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్న రాయలచెరువులోనిదీ దృశ్యం. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సీసీ రహదారులపై వాన నీరు కూడా ముందుకు కదల లేక అదే నీరు మురుగుగా మారుతోంది. వెరసి దుర్వాసనతో పాటు దోమలు కూడా వ్యాపిస్తున్నాయి. వీధుల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతోంది. ప్రధానంగా రైల్వేస్టేషన్ రోడ్డు, వేదవతి పాఠశాల రోడ్డు, నిమ్మకాయల మండీ రోడ్డు, బోయవీధి తదితర ప్రాంతాల్లో వాన నీరు ముందుకు కదలడం గగనంగా మారింది. కాలువను తలపిస్తున్న రైల్వేస్టేషన్ రోడ్డులో సమస్యపై అధికారులు కాలయాపన చేస్తుండటంతో రైల్వే ప్రయాణికులు కూడా అవస్థలకు గురవుతున్నారు. రెండేళ్లుగా ఈ సమస్య స్థానికులను వేధిస్తున్నా పరిశీలనలకే పరిమితమైంది తప్ప పరిష్కారానికి నోచుకోలేదు.

– న్యూస్‌టుడే, యాడికి

క్లిక్... క్లిక్



కాలువను తలపిస్తున్న సీసీ రహదారి

జెండా పండగకు సర్వం సిద్ధం



పరేడ్ మైదానంలో ప్రత్యేక గ్యాలరీ



రెపరెపలాడుతున్న జెండాలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దిన వేడుకలకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. నగరంలోని కవాతు మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. వేదిక ఏర్పాట్లను పోలీసు శాఖ పర్యవేక్షించగా. . మిగిలిన పనులు రెవెన్యూశాఖ పూర్తి చేసింది. ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేసే విధంగా సుమారు 16 ప్రదర్శనశాలలను ఏర్పాటు చేశారు. ఆయా శాఖల అధికారులు శకటాలను సిద్ధం చేశారు. రెండో జేసీ సయ్యద్‌ఖాజా, డీఆర్వో మల్లీశ్వరీదేవి, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మలోల తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల, గృహనిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, అనధికారులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కలెక్టర్ వీరపాండియన్ పిలుపునిచ్చారు.

కార్యక్రమాలు ఇలా..

- ఉదయం 9.00 గంటలకు మంత్రి కాలవ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు.
- 9.20కు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రసంగిస్తారు.
- 9.40కు స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం
- 9.45కు ప్రభుత్వ శకటాల ప్రదర్శన
- 9.50కు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- 10.30కు ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందజేత
- 11.00కు ప్రదర్శనశాలలు తిలకించడం, లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ
- సాయంత్రం 6.00 గంటలకు లలిత కళాపరిషత్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

అవార్డుల ప్రదానం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పలువురికి అవార్డులు అందజేయనున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేస్తారు.

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకోరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హేయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
- గాంధీజీ

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- **పీవీ రమణకుమార్,** చిలకలూరి పేట



బాజీ రౌత్ కథ విన్నారా?

అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

చిలిపి ప్రశ్న

నింగీ నేలా కలిసేదెప్పుడు?

- **కృష్ణవేణి,** విశాఖపట్నం

ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

GET	GO

బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.

8 

1 

9 

2 

10 

3 

11 

4 

12 

5 

13 

6 

14 

7 

15 

జవాబులు: బొమ్మల్లో ఏముంది: 1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn సందేశం: INDEPENDENCE DAY చిలిపిప్రశ్న: కళ్లు మూసుకున్నప్పుడు! ఏమిటిది: Get up and go

ఘనంగా భాజపా తిరంగా యాత్ర

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: దేశంలో 2022 నాటికి పేదరికం, తీవ్ర వాదం, అపరిశుభ్రత వంటి వాటిని పారదోలడానికి ప్రధాని మోదీ కంకణం కట్టుకున్నారని భాజపా జిల్లా అధ్యక్షులు అంకాల్‌రెడ్డి పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ తిరంగా యాత్ర నిర్వహించింది. నగరంలో సోమవారం రాత్రి బీజేవైఎం సారథ్యంలో గడియార స్తంభం వద్ద కాగడాలతో ప్రదర్శన చేపట్టారు. ముఖ్య అతిథిగా అంకాల్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ మహాత్మాగాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించి, దేశ స్వరాజ్యం కోసం పాటుపడ్డారన్నారు. చైనా వస్తువులను కొనవద్దని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, బీజేవైఎం నగర అధ్యక్షుడు అశోక్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు నరసింహయ్య, సయ్యద్‌బాబా, గోవర్ధన్, వంశీ, పవన్‌కుమార్, విజయ్, చంద్రశేఖర్, నిఖిల్, జాకబ్, శ్రీకాంత్, శీను తదితరులు పాల్గొన్నారు.



భాజపా నాయకుల కాగడాల ప్రదర్శన

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్

01:15 టాప్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 సినిమా చూపిస్త మావ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 హంగామా

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)

★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)

★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెస్ డెసర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్యూవర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ రాధారాస్ బిహారీజీ మందిరం, జుహలా, ముంబాయి, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్రనామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV — **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

Zee తెలుగు — **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

maa — **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO — **ఉదయం:** 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, **మధ్యాహ్నం:** 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, **సాయంత్రం:** 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **రాత్రి:** 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

బొప్పాయి సాగులో మెలకువలు

తక్కువ ఖర్చుతో రెండేళ్ల పాటు దిగుబడి నిచ్చే ఈ పండ్ల తోటల సాగుకు ప్రస్తుతం అనుకూల సమయమని టి.నరసాపురం ఉద్యాన అధికారిణి ఎం.రత్నమాల వివరించారు.

★ ముందుగా బొప్పాయి గింజలను ఎంపిక చేసుకుని పాలిథిన్ సంచులలో పెంచుకోవాలి. చౌడు, రాతి, నీటి నిల్వలు ఉన్న భూములు సాగుకు పనికిరావు. ఇతర నేలల్లో ఎకరాకు వెయ్యి మొక్కలను రెండు మీటర్ల ఎడంతో నాటుకోవాలి. నాటడానికి 15 రోజుల ముందు 40 సెం.మీ. లోతు, వెడల్పు, పొడవు గల గుంతలను తీసుకోవాలి. తీసిన మట్టికి 20 కిలోల పశువుల ఎరువు, కిలో వేపపిండి, 20 గ్రాముల అజోస్పిరిల్లమ్, 20 గ్రాముల ఫాస్ఫోబ్యాక్టీరియాలను వేసి కలిపి గుంత నింపాలి. 40 నుంచి 60 రోజుల వయసున్న 15 సెం.మీ. పొడవున్న మొక్కలను సాయంత్రం పూట నాటుకోవాలి.



మేలైన రకాలు

పూసా జెయింట్: ఈ రకానికి చెందిన పండు ఆకర్షణీయంగా ఉండి, పెద్ద సైజులో దృఢంగా ఉంటుంది. గాలివానలకు తట్టుకుంటాయి. కూరలకు ఉపయోగపడతాయి.

రెడ్‌లేడీ: ఇది తైవాన్ రకం. పండ్లు ఆకర్షణీయంగా, పెద్దవిగా ఉండి నారింజ రంగు గుజ్జు కలిగి తియ్యగా ఉండటంతో పాటు నిల్వ ఉంటాయి. దూర ప్రాంత రవాణాకు అనుకూలం. తెగుళ్లను తట్టుకోలేదు.

సన్‌రైజ్ సోలో: నారింజ రంగు గుజ్జు కలిగి దిగుబడి బాగుంటుంది.

నీటి యాజమాన్యం: మొక్క దగ్గర నీరు నిల్వకుండా చూడాలి. బిందు సేద్యం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు. చిన్న మొక్కలకు రోజుకు రెండు లీటర్లు, పెద్ద మొక్కలకు కాలానుగుణంగా రోజుకు 20 నుంచి 25 లీటర్ల నీటిని అందించాలి.

ఆకుముడత తెగులు: ఇది వైరస్ వలన వస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు ముడుచుకుని, కాయలు సహజ ఆకారం కోల్పోయి వంకరగా కాస్తాయి. కాయలు పక్వానికి రావు. దీని నివారణకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలి.

పాల సేకరణ: ఔషధాలకు ఉపయోగించే బొప్పాయి పాలను తీసేందుకు 70 నుంచి 90 రోజుల వయసు గల కాయకు పొడవునా నాలుగు వైపులా మూడు మి.మీ. లోతు ఉండేలా పదునైన వెదురు పుల్లతో గాటు పెట్టాలి. ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల లోపు అలా చేయాలి. పాలను కొబ్బరి చిప్పలో లేదా అల్యూమినియం పాత్రలో సేకరించాలి. జులై, ఆగస్టు నెలలో పాల ఉత్పత్తి అధికంగా ఉంటుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం.

పుదీన సాగుకు సూచనలు

పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో నాలుగు రకాలు ఉన్నాయి. అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మన దేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్ మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారిలో వినియోగిస్తారని, ఈ పంట సాగు వివరాలను వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్ తెలిపారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగ ముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు: శివాలిక్, హిమాలయ, కోసిమైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజనిని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.

★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.

★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

–న్యూస్‌టుడే, హాలహర్వి



గోపికల నృత్యం



మీరా పరిణయఘట్టం

నీ నామమే గోపాల..

మీరామాధురీయం.. శ్రీకృష్ణ తత్వం



మీరా తన్మయత్వం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: విశ్వవ్యాప్తమయిన శ్రీకృష్ణ నామ స్మరణతో భక్తులు పులకించిపోతున్నారని, సాయి, శ్రీకృష్ణుడు ఒక్కటేనని తెలియజేసే సందేశాన్ని నృత్య రూపకం ద్వారా అద్భుతంగా ప్రదర్శించారు. సోమవారం సాయికుల్వంత్ మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా విశాఖ బాలవికాస్ విద్యార్థులు 'మీరామాధురి' నాటికను నృత్యరూపకం ద్వారా ప్రదర్శించారు. తల్లిదండ్రుల ఆదేశాల మేరకు మీరారాణి భోజరాజును వివాహం చేసుకుంటుంది. మీరారాణి మదిలో శ్రీకృష్ణుణ్ని ఆరాధిస్తుంటుంది. మీరారాణికి భర్త భోజరాజు, కుల గురువులు కాలకూట విషం ఇస్తారు.. శ్రీకృష్ణున్ని కీర్తిస్తూ గీతాలను ఆలపించడంతో..విషం వికటిస్తుంది. సంత్ తులసిదాస్ శ్రీకృష్ణుడి చరితను విశ్వవ్యాప్తం చేయాలని మీరారాణికి తెలియజేసే ఘట్టాలను నృత్యరూపకం ద్వారా ప్రదర్శించి భక్తులను మంత్రముగ్ధులను చేశారు. నీ పాద సేవయే..నాకు రక్ష..మరణమైనా.. శరణమైనా ఆనందగా స్వీకరిస్తా.. అంటూ శ్రీకృష్ణుణ్ని కీర్తిస్తూ మీరారాణి ఆలపించిన భక్తిగీతం భక్తులను అమితంగా ఆకట్టుకుంది. బాలవికాస్ విద్యార్థులు శ్రీకృష్ణుడి లీలలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. బాలవికాస్ విద్యార్థులు సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. భక్తులు సంయుక్తంగా సత్యసాయి భక్తిగీతాలను ఆలపించారు. వేలాది మంది భక్తులు మహాసమాధిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం సాయికుల్వంత్ మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. సాయి విద్యార్థులు వేడుకలను ప్రదర్శిస్తారు. గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిగీతాలను ఆలపిస్తారు. వేడుకలకు వేలాది మంది భక్తులు తరలిరావడంతో ప్రశాంతినిలయం భక్తులతో కిటకిటలాడుతోంది.



పూజల్లో పాల్గొన్న మంత్రి సునీత

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

అనంత గ్రామీణం (సోమలదొడ్డి), న్యూస్‌టుడే: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఇస్కాన్ మందిరం హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరేహరే నామస్మరణతో మారుమోగింది. పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో మందిరం కిటకిటలాడింది. నల్లనయ్య అందాలు చూసి భక్తులు తరించిపోయారు. రాధాకృష్ణులను దర్శించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఇస్కాన్‌లో పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 10 గంటలకు వరుణ యాగం, మధ్యాహ్నం 12 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. మధ్యాహ్నం హరినామ సంకీర్తన, సాయంత్రం తులసి అర్చన, కృష్ణ తత్వంపై భాగవత ప్రవచనాలు చేశారు. సాయంత్రం రాష్ట్ర మంత్రి పరిటాల సునీత, పలువురు తెదేపా నాయకులు రాధాకృష్ణులను దర్శించుకున్నారు. ఆలయ జీఎం దామోదర గౌరంగదాస్ మంత్రికి స్వాగతం పలికారు. సంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి ఆమెకు ప్రసాదం అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న అశాంతి, అసూయ దూరం చేసుకుని, ఉత్తమ జీవితాన్ని గడపాలంటే కృష్ణతత్వం అవసరమన్నారు. ఇస్కాన్‌లో జన్మాష్టమి వేడుకలు ఏటా వైభవంగా నిర్వహించడం వల్ల ప్రజల్లో ఆధ్యాత్మికత పెరుగుతోందన్నారు. సాయంత్రం చిన్నికృష్ణుల వేషధారణ పోటీలు కనుల పండువగా జరిగాయి. రాత్రి 8 గంటలకు రాధాకృష్ణులకు ఊంజలసేవ, శయన హారతితో పూజలు చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సౌకర్యాలు కల్పించారు.

పంద్రాగస్టు వేడుకకు అక్షర స్వాగతం



అక్షర రూపంలో కూర్చుని స్వాతంత్ర్య వేడుకలకు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆల్‌హిలాల్ ఆంగ్లమాధ్యమ పాఠశాలకు చెందిన విద్యార్థులు సోమవారం పాఠశాల ప్రాంగణంలో అక్షర రూపంలో కూర్చుని వినూత్న రీతిలో స్వాతంత్ర్య వేడుకలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దాదాపు 270 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం 20 అడుగుల పొడువు, 10 అడుగుల వెడల్పు జాతీయ జెండాను పాఠశాలలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వీరిని పాఠశాల కమిటీ అధ్యక్షుడు అజ్మతుల్లా, కార్యదర్శి అరున్‌రషీద్, సభ్యులు రషీద్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహాయ ప్రధానోపాధ్యాయులు జుబేరానస్రీన్, నరేష్, గొవిందరాజులు, అన్వర్‌జాన్, ఇమ్రాన్, అబ్దుల్‌రెహమాన్, ఫైరోజ్, నసీహ, మక్బుల్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర అండర్-19 జట్టుకు ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అంతర్ రాష్ట్ర మహిళా క్రికెట్ పోటీల్లో పాల్గొనే అండర్-19 ఆంధ్ర జట్టుకు జిల్లా నుంచి అనూష ఎంపికైంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈ బాలిక ఆల్‌రౌండరుగా రాణిస్తోంది. ఇటీవల గుంటూరులో జరిగిన అంతర్ మండల క్రికెట్ పోటీల్లో అద్వితీయమైన ప్రతిభను చాటడంతో రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. జిల్లా నుంచి అనూషకు తుది జట్టులో స్థానం దక్కగా... పల్లవి స్టాండ్‌బైగా ఎంపికైందని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి షాబుద్దీన్ తెలిపారు.



అనూష